


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:36 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శుక్రవారం , అక్టోబర్,02, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-




## ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్

# దసరా గిఫ్ట్..

- కేబినెట్ ఆమోదముద్ర
- ఉద్యోగుల డీఏ నిరీక్షణకు తెర
- 235 మండలాల్లో కరువు: అధికారులు
- కరువుపై కేబినెట్ సబ్‌కమిటీ
- కేంద్ర సాయం కోరాలని ప్రభుత్వ నిర్ణయం



ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు డీఏలు చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోదముద్ర వేశారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటినుంచో డీఏల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది.

రేవంత్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త అందించింది. రెండు డీఏలు చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఎల్‌నినో పరిస్థితులపై తెలంగాణ కేబినెట్‌లో చర్చ జరిగింది. 235మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయని అధికారులు కేబినెట్‌కు వివరించారు. ఈ అంశంపై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే కరువు పరిస్థితులపై త్వరలోనే అఖిలపక్షం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితులు, ఉపశమన చర్యలపై సలహాలు, సూచనలు స్వీకరించాలని కేబినెట్ నిర్ణయించింది. తెలంగాణలో కరువు మండలాల ప్రకటనతో పాటు, సాయం అందించాలంటూ కేంద్రాన్ని కోరాలని కూడా కేబినెట్ నిర్ణయానికి వచ్చింది. కేంద్రమంత్రులను కలిసి తెలంగాణలోని కరువు పరిస్థితిని వివరించాలని మంత్రులకు సీఎం రేవంత్ సూచించారు.

అటు హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలో భారీ పునర్వ్యవస్థీకరణ జరిగింది. జోన్లు, డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులు చేసింది.

మిగతాది 2 లో



## నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి..

# వృద్ధుడికి జీవిత ఖైదు

హైదరాబాద్:

నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి కేసులో వృద్ధుడికి జీవితఖైదు విధిస్తూ నాంపల్లి కోర్టు తీర్పు ఇచ్చింది. గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న జి.నారాయణ(76) అదే ప్రాంతంలోని చిన్నారి(4)పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో 28 జూన్ 2025న గోల్కొండ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదుతో పాటు రూ.25వేలు జరిమానా విధిస్తూ నాంపల్లి కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.2లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

# ఫారం-6 మార్పులపై రాహుల్ ప్రశ్నలు

- ఎవరి ఆదేశాలతో మార్పులు?
- TCS పై ఒత్తిడి తెచ్చారా?
- టీసీఎస్‌లో ఆమోదించింది ఎవరు?
- ఈసీ తీరుపై కాంగ్రెస్ నిరసనలు
- అదనపు డిక్లరేషన్లపై వివాదం



2 లో

## అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తెస్తాం: సీఎం చంద్రబాబు





అమరావతి: అరకు కాఫీ తోనే తనకు రోజు మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ గొప్ప వారసత్వానికి అరకు కాఫీ ప్రతీకగా నిలుస్తోందన్నారు. అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్భంగా అరకు కాఫీ ప్రయాణాన్ని పరిచయం చేశారు. రాష్ట్రంలోని కొండ ప్రాంతాల నుంచి ప్రపంచవ్యాప్తంగా కాఫీ కప్పుల్లోకి చేరుతోందని తెలిపారు. అరకు ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి కాఫీ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పెట్టుబడులు పెడుతోందన్నారు. స్థానిక కాఫీ రైతులకు మరింత సాధికారత కల్పించడంతో పాటు.. ప్రపంచ కాఫీ పటంలో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత స్థానం కల్పించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు.

## నీటి వనరులను కలుషితం చేసే హక్కు ఎవరికీ లేదు: పవన్ కల్యాణ్

అమరావతి: నీటి వనరులను కలుషితం చేసే హక్కు ఎవరికీ లేదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో సీ ఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్



2లో

ఆఫ్ ఇండియా (ఎస్ఈఏఐ) ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రతినిధులు డిప్యూటీ సీఎంను కలిశారు.

ఈ సందర్భంగా ఆక్వా ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు పాటించాల్సిన పర్యావరణ నిబంధనలపై పవన్ సమీక్షించారు. ఏ పరిశ్రమ అయినా పర్యావరణానికి, సమాజానికి హాని కలిగించటం ఆమోదయోగ్యం కాదన్నారు. కాలుష్యాన్ని మొదట్లోనే నివారించడం అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు.








2 లో

## నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు చర్యలు: మంత్రి లోకేశ్

అమరావతి: నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చే వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలన్నారు.



హైదరాబాద్:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని, 54లక్షల మందినితుదిజాబితాలోకితీసుకున్నామని వెల్లడించారు. "ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80వేల మందికి నోటీసులు ఇచ్చాం. నోటీసులు అందుకున్న వారిలో 20శాతం మంది సమాధానాలు ఇచ్చారు. నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకే బీఎల్‌వోలు వెళ్లి సంబంధిత పత్రాలు తీసుకుంటారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ ఉండాల్సిన పనిలేదు.. ఒక్కరే మిగిలిన కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుంది. సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు" అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు.



2లో..

## బీఆర్ఎస్‌తో

# పొత్తు ఉండదు

- పొత్తుకు బీజేపీ సిద్ధంగా లేదు
- ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుస్తుందని ధీమా
- కేసీఆర్ కుటుంబం ఐక్యంగా ఉంటే చాలు
- కాంగ్రెస్ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని విమర్శ
- రేవంత్ వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి ఖండించారు

న్యూఢిల్లీ:

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతో పొత్తుపై బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ ఎటువంటి పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు.

# ఎల్‌నినో ప్రభావం..

### ఈ ఏడాది చలి తీవ్రత తక్కువే: వాతావరణశాఖ

హైదరాబాద్:

శీతాకాలం ఔట్ లుక్‌ను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. వర్షాకాలం ముగిసి నేటి నుంచి శీతాకాలం ప్రారంభమైనట్లు తెలిపింది.




2లో..

# ఫారం-6లో మార్పులు ఎవరి ఆదేశాలతో జరిగాయో చెప్పండి: రాహుల్

మొదటిపేజీ తరువాయి
ఓటరు నమోదుకు ఉపయోగించే ఆన్‌లైన్ ఫారం-6లో మార్పులు ఎవరి ఆదేశాలతో జరిగాయో బయటపెట్టాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. "టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తో ఈ మార్పులు చేయించింది ఎవరు? టీసీఎస్‌లో దీనికి ఆమోదం తెలిపింది ఎవరు? ఆ సంస్థపై ఏమైనా ఒత్తిడి తెచ్చారా?" అని ఆయన ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నూతన నిబంధనలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఎస్ఎస్ సంధూ, వివేక్ జోషి అభ్యంతరం తెలిపినట్లు వార్తలు రావడంతో దీనిపై వివాదం తలెత్తిన విషయం తెలిసిందే. దీంతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే ఈసీ పనితీరును ప్రశ్నిస్తూ రాహుల్ గాంధీ వరుసగా పోస్ట్‌లు చేస్తున్నారు.

**మేధావులు, విద్యావేత్తలపై మోదీ అక్కసు: రాహుల్**
సర్ ప్రక్రియలో భాగంగా.. కొత్తగా దరఖాస్తు చేసుకోవాలనుకునే ఓటర్లు తండ్రి, తాతల పేర్లను వెల్లడించాలని పేర్కొంటూ ఎన్నికల సంఘం ఫారం-6కు అదనంగా డిక్లరేషన్‌ను జోడించడంతో వివాదం తలెత్తింది. ఆన్‌లైన్ పోర్టల్‌లో ఈ వివరాలు నమోదు చేయకపోతే దరఖాస్తు ముందుకు సాగట్లేదని చాలా మంది ఫిర్యాదులు చేశారు. దీని వల్ల తాము ఓటుకు దూరమయ్యే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, సర్ ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాల్లో ఈ అదనపు డిక్లరేషన్ నిబంధనను సెప్టెంబరు 30 నుంచి ఈసీ (జుశ్రీవవ్‌ఱశీఅ జశీఎఎఱంంఱశీఅ) తొలగించింది. అయితే ప్రస్తుతం సర్ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో మాత్రం అది యథావిధిగా ఉండటం గమనార్హం.

# బీఆర్‌ఎస్‌తో పొత్తు ఉండదు

మొదటిపేజీ తరువాయి
బీఆర్‌ఎస్ పార్టీ ముందుకు వచ్చినా తాము సిద్ధంగా లేమని చెప్పారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

"తెలంగాణలో బీఆర్‌ఎస్‌తో బీజేపీ పొత్తు ఉండదు. బీఆర్‌ఎస్‌తో పొత్తు ఉంటుందని ఎవరు అంటున్నారు? బీఆర్‌ఎస్‌తో పొత్తు ఎవరు కోరుకోవడం లేదు. మొదట కేటీఆర్ ఆయన చెల్లెలు కవితతో కలిసి ఉండాలి. కేసీఆర్ కుటుంబమంతా ఐక్యంగా ఉంటే చాలు. మేము వాళ్లతో కలవాల్సిన అవసరం లేదు. ఖైరతాబాద్‌లో లాస్ట్ టైం పొరపాటున ఓడిపోయాం. ఈసారి వందకు వంద శాతం సీటు నిలబెట్టుకుంటాం. బీజేపీని గెలిపించాలని ఖైరతాబాద్ ప్రజలు ఇప్పటికే మెంటల్‌గా ప్రిపేరైపోయారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రజల తీర్పును కాలరాసింద"ని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**రేవంత్.. సోనియా బానిస**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. సోనియా గాంధీ కుటుంబానికి బానిసగా ఉంటానని చెప్పడాన్ని ఆక్షేపించారు. 'రేవంత్.. ఢిల్లీలో సోనియా కుటుంబానికి బానిస. హైదరాబాద్‌లో మజ్లిస్ కుటుంబానికి బానిస' అని వ్యాఖ్యానించారు. మహిళల రిజర్వేషన్లు, పార్లమెంట్ సీట్ల పెంపు విషయంలో రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. సీట్ల పెంపు విషయంలో అబద్ధాలతో విషం చిమ్ముతూ, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.

**రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తున్నా**
రేవంత్‌రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సనాతన ధర్మం, రాజ్యాంగబద్ధ సంస్థలపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. మతం, దేవుడి పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రోజుకో కొత్త అంశాన్ని తెర మీదకు తెచ్చి నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రజలను అన్ని రకాలుగా విభజించే అలవాటు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటి నుంచో ఉందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ దసరా గిఫ్ట్..

మొదటిపేజీ తరువాయి
మొత్తం 76 ప్రాంతాలకు సంబంధించి పోలీస్ పరిధులను పునర్విభజిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొన్ని పోలీస్‌స్టేషన్ల పరిధులను ఇతర జోన్లు, డివిజన్లకు బదిలీ చేశారు. మార్కెట్ పీఎస్ పరిధిలోని పలు ప్రాంతాలను మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోకి మార్చారు. మహేశ్వరం, శంషాబాద్, సైబరాబాద్ పరిధుల్లోనూ పోలీస్‌స్టేషన్ల పరిధులను పునర్విభజించారు. శంషాబాద్ డివిజన్‌లోనూ కీలక మార్పులు చేశారు. ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పేరును శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌గా మార్చారు. ఆర్‌జీఐఏ, శంషాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధులను కూడా పునర్వ్యవస్థీకరించారు. రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, మీర్‌పేట్ ప్రాంతాల్లో పోలీస్ పరిధులను మార్చారు.
మరోవైపు.. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సనత్‌నగర్ ప్రాంతాల్లోనూ పరిధుల పునర్విభజన జరిగింది. ప్రాంతాల వారీగా పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ మార్పులు చేసినట్టు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. కేవలం లా అండ్ ఆర్డర్ పరిధులకే పరిమితం కాకుండా.. ట్రాఫిక్ పోలీస్ పరిధిలోనూ పునర్వ్యవస్థీకరణ చేపట్టారు. జోన్లు, డివిజన్లలో మార్పులు చేశారు. వుమెన్ సేఫ్టీ వింగ్‌కు కొత్తగా జోన్లను కేటాయించారు. జోనల్ సైబర్ సెల్ పరిధులను కూడా పునర్వ్యవస్థీకరించారు. మొత్తంగా.. హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలో 76 ప్రాంతాలకు సంబంధించి మార్పులు జరిగాయి. వివిధ పోలీస్‌స్టేషన్లు, జోన్లు, డివిజన్ల పరిధులను పునర్విభజిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## నీటి వనరులను కలుషితం చేసే హక్కు ఎవరికీ లేదు: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: నీటి వనరులను కలుషితం చేసే హక్కు ఎవరికీ లేదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో సీ ఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈఏఐ) ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రతినిధులు డిప్యూటీ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా ఆక్వా ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు పాటించాల్సిన పర్యావరణ నిబంధనలపై పవన్ సమీక్షించారు. ఏ పరిశ్రమ అయినా పర్యావరణానికి, సమాజానికి హాని కలిగించటం ఆమోదయోగ్యం కాదన్నారు. కాలుష్యాన్ని మొదట్లోనే నివారించడం అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు.
ఆక్వా వ్యర్థాల కారణంగా సహజ నీటి వనరులు, భూగర్భజలాలు కాలుష్యం బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతీ పరిశ్రమ నిర్దేశిత ప్రమాణాలు తప్పక పాటించి తీరాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 128 ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు ఉండగా.. 82 యూనిట్ల నుంచి నమూనాలు సేకరించి పరీక్షించామని ఈ సందర్భంగా ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అందులో 49 యూనిట్లు ప్రమాణాలను పాటించడం లేదన్నారు. ఇది జలవనరులపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.
దీనిపై పవన్ స్పందిస్తూ.. ఇష్టారాజ్యంగా నిబంధనలు ఉల్లంఘించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఆక్వా పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు నీటి వనరులను కలుషితం చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల జీవనాధారానికి, వ్యవసాయానికి, మత్స్య సంపదకు, పర్యావరణ వ్యవస్థలకు ఈ నీటి వనరులే అత్యంత కీలకమన్నారు. పరిశ్రమలు నిర్దేశిత ప్రమాణాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. పారిశ్రామిక అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ తెలిపారు. ఆక్వా ప్రాసెసింగ్ పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు మత్స్యకార ప్రతినిధులు, ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులతో సంయుక్త సమావేశం నిర్వహించి, పర్యావరణ నిబంధనల అమలు, ప్రాసెసింగ్ రంగాల స్థిరమైన అభివృద్ధి గురించి చర్చిస్తామని తెలిపారు.

## నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు చర్యలు: మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి
దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రిక్రూట్ మెంట్ మోడల్‌ను ఆసక్తిగా గమనిస్తోంది, మనం అనుసరిస్తున్న విధానాలనే ఇతర రాష్ట్రాలు అనుసరించే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.
రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. దీనిపై ఉన్నత విద్య డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా స్పందిస్తూ... అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబర్‌లో రాత పరీక్ష నిర్వహణకు ఏపీపీఎస్సీ ఏర్పాట్లుచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో క్యాంపస్‌ల ఏర్పాటుకు జేఎస్ఎస్ యూనివర్సిటీ, థాపర్ యూనివర్సిటీ, యూపీఈఎస్, జేయూఎస్ యూనివర్సిటీ, బెన్నెట్ యూనివర్సిటీ, సవిత యూనివర్సిటీ వంటివి ఆసక్తి చూపుతున్నాయని అధికారులు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థల క్యాంపస్‌ల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించాలని, త్వరితగతిన నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 1**


లక్కిరెడ్డిపల్లి టౌన్ లోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు, వితతులకు, వికలాంగులకు, పెన్షన్ పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రెడిట్‌కార్డు ఛార్జీలు తగ్గిస్తామని.. రూ.3.50 లక్షల స్వాహా


ఇప్పటి వరకు బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం కార్డుల నుంచి డబ్బులు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు.. ఇప్పుడు క్రెడిట్ కార్డుదారులను లక్ష్యంగా చేసుకొని రూ.లక్షలు కాజేస్తున్నారు. ఇలాంటి ఘటనే డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలో జరిగింది. క్రెడిట్ కార్డుకు వార్షిక ఫీజు 3,500 ఉంటుందని, వివరాలు అప్‌డేట్ చేస్తే ఫీజు తగ్గిస్తామని చెప్పి.. దాదాపు రూ. 3.50 లక్షలు కాజేశారు. గత నెల 22న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానికంగా కార్ల కొనుగోలు, అమ్మకాల వ్యాపారం చేసే ఓంకార్.. ఐదారు క్రెడిట్ కార్డులను వినియోగిస్తుంటారు. 15 రోజుల క్రితం ప్రైవేటు బ్యాంక్ నుంచి కొత్తగా క్రెడిట్ కార్డు ఇస్తామని ఫోన్ రావడంతో బాధితుడు వివరాలు ఇచ్చారు. క్రెడిట్ కార్డు కుడా వచ్చింది. వారం తర్వాత మీరు క్రెడిట్ కార్డు కొత్తది తీసుకున్నారు కదా.. వార్షిక ఫీజు రూ.3,500 చెల్లించాల్సి ఉంటుందని సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి చెప్పారు. ఛార్జీలు తగ్గాలంటే ఒక యాక్ ఇన్‌స్టాల్ చేసుకొని వివరాలు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. వాట్సప్ నెంబర్‌కు లింక్ పంపించి ఓపెన్ చేయాలని సూచించారు. లింక్ ఓపెన్ చేయగానే ఏపీకే ఫైల్ ఇన్‌స్టాల్ అవడంతో క్షణాల్లో ఫోన్ మొత్తం హ్యాకర్ల చేతుల్లోకి వెళ్లింది. ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నట్లు ఓటీపీలు రావడం, అన్ని క్రెడిట్ కార్డుల నుంచి రూ. 3.50 లక్షలు కట్ కావడం జరిగిపోయాయి. మోసపోయినట్లు తెలుసుకున్న బాధితుడు.. పోలీసులను ఆశ్రయించాడు.

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి పిటిషన్.. విచారణ వాయిదా

ఖైరతాబాద్ ఉప ఎన్నిక అంశంలో మాజీ మంత్రి పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు లో విచారణ జరిగింది. అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ విజయారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్ ఎన్నికపై 2024లో పిటిషన్ వేశామని కోర్టుకు తెలిపారు. అఫిడవిట్‌లో దానం తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఆ పిటిషన్ ప్రస్తుతం విచారణ దశలో ఉందని విజయారెడ్డి తరఫు న్యాయవాది చెప్పారు. గతంలో వేసిన పిటిషన్‌పై తీర్పు వచ్చే వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆదేశించాలని విజయారెడ్డి కోరారు.

# ఈసీ కార్యాలయం తగలబడిపోతుంది: దానం

గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మాత్రం మామూలుగా ఉండదు. ఎన్నికల కమిషనర్ కార్యాలయం తగలబడిపోతుంది" ఆయన అంటూ వ్యాఖ్యానించారు.

ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నేతలు వ్యవస్థీకృతమైన ఓట్ చోరీకి పాల్పడుతున్నారని.. ఈసీ తక్షణమే స్పందించి, తొలగించిన ఓట్లను యథావిధిగా పునరుద్ధరించాలని దానం డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా.. ఖైరతాబాద్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకురాలు, పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలంటూ ఆమె దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. దీంతో, పిటిషన్ తదుపరి విచారణ ఎప్పుడు జరుగుతుంది? అనేది ఆసక్తికరంగా మారింది.

# ఎల్‌నినో ప్రభావం..

## ఈ ఏడాది చలి తీవ్రత తక్కువే: వాతావరణశాఖ

మొదటిపేజీ తరువాయి
ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది చలి తీవ్రత తక్కువగానే ఉంటుందని పేర్కొంది. అక్టోబర్‌లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. అక్టోబర్ నుంచి డిసెంబర్ సీజన్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని పేర్కొంది. దేశవ్యాప్తంగా అక్టోబర్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే వీలుందని తెలిపింది. తెలంగాణలో ఈ సీజన్‌లో 18 శాతం లోటు వర్షపాతం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. అత్యధిక లోటు వర్షపాతం జాబితాలో నల్గొండ, నిర్మల్, జోగులాంబ గద్వాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలు ఉన్నట్లు పేర్కొంది.

## హైదరాబాద్ వాసులకు భారీ శుభవార్త.. ఆర్టీసీ, మెట్రో సర్వీసులకు కామన్ పాస్.. ఒక్కసారి కొంటే..

హైదరాబాద్ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. నగరంలోని బస్సులు, మెట్రోలో ప్రయాణం మరింత సులభతరం కానుంది. బస్సులు, మెట్రోలలో ప్రయాణించాలంటే ప్రతీసారి టికెట్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ఒకే పాస్‌తో ఆర్టీసీ బస్సులతో పాటు మెట్రోలలో కూడా ప్రయాణం చేయవచ్చు. మెట్రోలలో ఫిజికల్ టికెట్ తీసుకోవాలంటే కౌంటర్ల వద్ద క్యూలైన్లలో నిల్చోవాల్సి ఉంటుంది. దీని వల్ల సమయం వృథా అవుతుంది. ఆర్టీసీ బస్సుల్లో టికెట్ తీసుకోవాలన్నా రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు చాలా సమయం పడుతుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు రేవంత్ సర్కార్ కామన్ పాస్‌ను తీసుకొచ్చింది. దీని వల్ల పదే పదే టికెట్ తీసుకోవాల్సిన పని లేకపోవడం వల్ల వేగవంతమైన ప్రయాణం చేయవచ్చు.



**మెట్రో, ఆర్టీసీ సేవలకు ఉమ్మడి పాస్**
ఆర్టీసీ, మెట్రో సర్వీసుల కోసం కామన్ పాస్‌ను అక్టోబర్ 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించనుంది. ప్రజాభవన్‌లో జరగనున్న కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీనిని లాంచ్ చేయనున్నారు. ఇందులో భాగంగా రోజువారీ, వారం రోజులు, నెలవారీ పాస్‌లను ప్రవేశపెడతారు. రోజువారీ పాస్ ధర రూ.400గా ఉండనుండగా.. నెలవారీ పాస్ ధర రూ.8500గా నిర్ణయించారు. పాస్‌తో మెట్రో, ఆర్టీసీ బస్సులు రెండింటిల్లోనూ నగర పరిధిలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నమాట. రోజూ ప్రతీ బస్సులో, మెట్రోలో టికెట్ తీసుకోవాల్సిన పని తప్పుతుంది. తెలంగాణ ప్రభుత్వం, టీజీఎస్‌ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో రైల్ సంయుక్తంగా ఈ కామన్ పాస్‌ను తీసుకొస్తున్నాయి. రేపటి నుంచే ఈ పాస్‌లను ప్రజలు కొనుగోలు చేయవచ్చు. ఈ పాస్ హైదరాబాద్ పరిధిలో తిరిగే ఆర్డినరీ, మెట్రో లగ్జరీ, ఎలక్ట్రిక్, ఏసీ బస్సుల్లో వర్తిస్తుంది. ఇక మెట్రోలలో కూడా వర్తిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్ పరిధి వరకు ఈ పాస్‌లు చెల్లుబాటు అవుతాయి. దీంతో శివారు ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగపడనుంది.

**యాప్‌లోనే ఆర్టీసీ టికెట్ బుకింగ్..**
ఆర్టీసీ టికెట్ బుకింగ్ మరింత సులువు కానుంది. యాప్‌లో టికెట్ పొందే విధానం తీసుకొస్తుంది. రోజువారీ టికెట్‌తో పాటు డే, వీక్లీ, నెలవారీ పాస్‌లను యాప్ ద్వారానే పొందవచ్చు. దీని ఫిజికల్ టికెట్ అవసరం ఉండదు. అక్టోబర్ 2న ఈ కొత్త సిస్టమ్‌ను టీజీఎస్‌ఆర్టీసీ ప్రారంభించనుంది. ఇప్పటివరకు పాస్ తీసుకోవాలంటే ఆర్టీసీ కౌంటర్లకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పటినుంచి ఆ బాధ తప్పుతుంది. సులువుగా మొబైల్ యాప్ ద్వారానే ఆర్టీసీ పాస్‌లు పొందవచ్చు. ఇక ఉమ్మడి పాస్ వల్ల టికెట్ కష్టాలు తొలగిపోనున్నాయి.

## బీచ్‌లో విషాదం.. ఎనిమిది మంది విద్యార్థుల మృతి

మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విహారయాత్రలో భాగంగా బీచ్‌కు వెళ్లిన విద్యార్థుల్లో ఎనిమిది మంది నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుణె జిల్లాలోని ఓ ప్రైవేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులు, సిబ్బంది రాయ్‌గఢ్ జిల్లాలోని దివేఅగర్ బీచ్‌కు పిక్నిక్‌కు వెళ్లారు. వీరిలో 25 మంది బాలురు, 17 మంది బాలికలు, ఆరుగురు ఉపాధ్యాయులు సహా మొత్తం 48 మంది ఉన్నారు. ఈ క్రమంలోనే సముద్రంలో దిగిన ఎనిమిది మంది విద్యార్థులు నీటి లోతు, ప్రవాహాన్ని అంచనా వేయలేక కొట్టుకుపోయారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన సహాయక బృందాలు.. ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశాయని పోలీసులు తెలిపారు.



ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం , అక్టోబర్,02, 2026

www.trinetnews.com

# ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోవాలి

**ఎన్నికల కమిషన్ తక్షణమే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి**
**-మాజీ మంత్రి దానం నాగేందర్**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:**
ఓట్ల తొలగింపులో ఎన్నికల కమిషన్ వైఖరి మార్చుకోకపోతే , ఎన్నికల కమిషన్ కార్యాలయంతో పాటు హైదరాబాద్ నగరం తగలబడి పోతుందని మాజీ మంత్రి దానం నాగేందర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ అధికారులు బీజేపీ తో అనుబంధంగా పని చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హిమాయత్ నగర్ డివిజన్ లో సీసీ రోడ్ పనుల ప్రారంభోత్సవంలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ, కేవలం హిమాయత్ నగర్ డివిజన్ లోనే 20 వేల ఓట్ల వరకు తొలగించారని... బీజేపీ నాయకులు ఢిల్లీ కేంద్రంగా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి ఓటును కాపాడుకునే బాధ్యత తనపై ఉందన్నారు. ఎన్నికల కమిషన్ తక్షణమే తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని దానం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటాలు ఉధృతంగా ఉంటాయని దానం స్పష్టం చేశారు.

# విదేశీ మహిళలతో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టురట్టు.




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01 :**
గచ్చిబౌలి డ్రీమ్ ఫ్రైడ్ హోటల్ కేంద్రంగా విదేశీ అమ్మాయిలతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు దాడులు నిర్వహించారు.పక్క సమాచారంతో హోటల్ పై గచ్చిబౌలి పోలీసులు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సంయుక్తంగాఆపరేషన్నిర్వహించారు. నిర్వాహకుడు నిఖిల్,రామ్మోహన్ రెడ్డి,విటుడు హర్షిత్ సింఘానియా,వ్యభిచారానికి పాల్పడుతున్న ముగ్గురు విదేశీ మహిళలు అదుపులోకి తీసుకున్నారు.సంఘటన స్థలం నుండి 23 వాడిన కాండమ్స్ 13వేల నగదు,మారం మోహన్ రెడ్డి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రధాన నిర్వాహకుడు నిఖిల్ ఢిల్లీకి చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు.మహిళలను గచ్చిబౌలిలోని డ్రీమ్ ఫ్రైడ్ హోటల్లో వేరే వేరే గదుల్లో ఉంచి కాస్టిలీ వ్యభిచారం నిర్వహిస్తున్నారు. పట్టుబడ్డ
మహిళలు ముగ్గురు ఉజ్బెకిస్తాన్ దేశానికి చెందిన వారిగా గుర్తించారు.దొరికిన విదేశీ మహిళల వద్ద పాస్పోర్టులు, వీసాలు, చెల్లుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఉజ్బెకిస్తాన్ దేశం నుండి కొద్ది రోజుల క్రితమే హైదరాబాదుకు వచ్చినట్లు విచారణలో తేలింది.ఈ మేరకు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్న మని ఇన్స్పెక్టర్ సైదులు తెలిపారు.

# కో కన్వీనర్ గా డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన ముంత మల్లేష్ యాదవ్ ను నియమిస్తూ ఉత్తరువు కాఫీ ని బిజేపీ దివ్యాంగుల జిల్లా కన్వీనర్ రాపోలు సంతోష్, దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గోలి ప్రభాకర్ గారలు ముంత మల్లేష్ యాదవ్ కు అందచేశారు

**నల్లగొండ , ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 1 :**
బీజేపీ నల్గొండ దివ్యాంగుల విభాగం జిల్లా
కో కన్వీనర్ గా డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన ముంత మల్లేష్ యాదవ్ ను నియమిస్తూ ఉత్తరువు కాఫీ ని బీజేపీ దివ్యాశీగుల జిల్లా కన్వీనర్ రాపోలు సంతోష్, దివ్యాశీగుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గోలి ప్రభాకర్ గారలు
ముంత మల్లేష్ యాదవ్ కు అందచేశారు
ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు దివ్యాశీగులకు కాంగ్రేస్ మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసారు ఈ విషయంలో బీజేపీ దివ్యాశీగుల విభాగం ఆధ్వర్యంలో దశల వారీ ఉద్యమం చేపట్టనున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా



బీజేపీనాయకులుపిండి పాపిరెడ్డి, దాసరి వెంకటయ్య.తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పచెప్పిన రాపోలు సంతోష్ గారికి గోలి ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియ చేసారు

# బెర్లిన్‌లో తెలంగాణ లెజిస్లేచర్ ప్రతినిధులకు ఘన స్వాగతం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01 :**
కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ ) ఆధ్వర్యంలో స్టడీ టూర్‌లో భాగంగా జర్మనీ రాజధాని బెర్లిన్ నగరానికి చేరుకున్న తెలంగాణ లెజిస్లేచర్ ప్రతినిధులకు బెర్లిన్ విమానాశ్రయంలో తెలంగాణ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కుమార్ కు తెలంగాణ విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు.
కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ ) ఆధ్వర్యంలో తెలంగాణ లెజిస్లేచర్ తరఫున చేపట్టిన స్టడీ టూర్‌లో భాగంగా ప్రతినిధి బృందం నేడు బెర్లిన్ నగరానికి చేరుకుంది. ఈ పర్యటనలో భాగంగా పార్లమెంటరీ వ్యవస్థలు, శాసనసభల పనితీరు, ప్రజాస్వామ్య ప్రక్రియలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి వివిధ అంశాలపై అధ్యయనం చేయనున్నారు. అలాగే అక్కడి పార్లమెంటరీ వ్యవస్థలు, ప్రజాప్రతినిధుల విధులు, శాసన ప్రక్రియలకు సంబంధించిన అనేక అంశాలను పరిశీలించి, పరస్పర అనుభవాలను పంచుకోనున్నారు. అంతకుముందు.. బెర్లిన్ విమానాశ్రయంలో తెలంగాణకు చెందిన విద్యార్థులు, ప్రవాస తెలంగాణవాసులు ప్రతినిధి బృందానికి ఆత్మీయ స్వాగతం పలికారు.

# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.2 కోట్ల చేయూత

## - విద్యకు చేసే సాయం తరతరాలకు ఉపయోగం: డిజిపి సి.వి.ఆనంద్



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబరు 1:**
యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (యిప్స్) నిర్మాణానికి కార్పొరేట్ సంస్థలు, దాతలు ముందుకు రావడం అభినందనీయమని డిజిపి సి.వి. అన్నారు. విద్య కోసం అందించే సహాయం సమాజంపై శాశ్వత ప్రభావం చూపుతుందని, దాని ప్రయోజనాలు భవిష్యత్ తరాలకు కూడా అందుతాయని పేర్కొన్నారు.
మంచిరేవులలోని యిప్స్ అకడమిక్ బ్లాక్ నిర్మాణానికి ఎంవైకే లాటిక్రెట్ (ఎంవైకే ఫౌండేషన్) రూ.2 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) లో భాగంగా ఈ విరాళాన్ని అందించింది. ఎంవైకే లాటిక్రెట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ మురళీ యాదమ గురువారం డిజిపి కార్యాలయంలో సి.వి. ఆనంద్‌కు రూ.2 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పోలీసు సిబ్బంది పిల్లలతో పాటు సాధారణ ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన అవకాశాలు కల్పించడమే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లక్ష్యమన్నారు. విద్యా సంస్థల నిర్మాణానికి కార్పొరేట్ సంస్థలు, దాతలు, ఇతర భాగస్వాములు అందిస్తున్న సహకారం ప్రాజెక్టుకు మరింత బలాన్నిస్తుందని చెప్పారు.
విద్యారంగానికి ఇచ్చే విరాళం, చేయూత ఎప్పటికీ విలువైనదేనని, సమాజ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుందని డిజిపి పేర్కొన్నారు.

# పరిశుభ్రత, ఈ-వ్యర్థాల తొలగింపే లక్ష్యం

## ‘ప్రత్యేక ప్రచారం 6.0’కు సిద్ధమైన కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ

**-దేశవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలకు 595 ప్రాంతాల గుర్తింపు**
**-31,515 భౌతిక దస్త్రాలు, 323 ఈ-ఫైళ్ల సమీక్ష**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
కేంద్ర పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏఆర్‌పీజీ) ప్రారంభించిన ‘ప్రత్యేక ప్రచారం 6.0’లో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చురుగ్గా పాల్గొంటోంది. పరిశుభ్రత, ఈ-వ్యర్థాల తొలగింపు, పెండింగ్ సమస్యల పరిష్కారం,దస్త్రాలనిర్వహణపై ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు.
మంత్రిత్వ శాఖకు అనుబంధంగా దేశవ్యాప్తంగా పనిచేస్తున్న సంస్థలు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టేందుకు సన్నద్ధమయ్యాయి. సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు నిర్వహించిన సన్నాహక దశలో పరిష్కరించాల్సిన అంశాలు, పరిశుభ్రత కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించారు. అమలు దశ అక్టోబర్ 2న **ప్రారంభమై 31 వరకు కొనసాగనుంది.**
సన్నాహక దశలో పరిశుభ్రత కార్యక్రమాల కోసం



దేశవ్యాప్తంగా 595 ప్రాంతాలను గుర్తించారు. పెండింగ్‌లో ఉన్న 80 మంది ఎంపీల సూచనలు, 46 పార్లమెంటరీ హామీలు, 26 ప్రధానమంత్రి కార్యాలయ సూచనలు, 28 రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు, 92 ప్రజా ఫిర్యాదులు, 44 ప్రజా ఫిర్యాదుల అప్పీళ్లను పరిష్కరించాలని నిర్ణయించారు. అలాగే 31,515 భౌతిక దస్త్రాలు, 323 ఈ-ఫైళ్లను సమీక్షకు ఎంపిక చేశారు.

**పరిశుభ్రతపై విస్తృత కార్యక్రమాలు**

‘స్వచ్ఛతా హీ సేవ--2026’లో భాగంగా సెప్టెంబర్ 18న మంత్రిత్వ శాఖ అధికారులు, సిబ్బందికి ‘స్వచ్ఛతా మే సహభాగ్’ అంశంపై నినాదాల రచన పోటీ నిర్వహించారు. సెప్టెంబర్ 22న ‘స్వచ్ఛ భారత్--వికసిత భారత్’ అంశంపై పోస్టర్ల రూపకల్పన పోటీ చేపట్టారు.
నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సహకారంతో పరిశుభ్రత, వారసత్వం, సంస్కృతికి సంబంధించిన అంశాలపై సెప్టెంబర్ 23న కర్తవ్య భవన్--2 ప్రాంగణంలో వీధి నాటకాన్ని ప్రదర్శించారు. వివిధ మంత్రిత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.
నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా సమన్వయంతో సెప్టెంబర్ 29న శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రికార్డు గదిని పరిశీలించి, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం దస్త్రాలను సమీక్షించారు. తొలగించాల్సిన అనేక పాత దస్త్రాలను గుర్తించారు.
అక్టోబర్ 2న భారత పురావస్తు సర్వేక్షణ విభాగం సహకారంతో ఢిల్లీలోని పురానా ఖిలా వద్ద ‘ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్’ పేరుతో శ్రమదానం,మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# పరిశుభ్ర భారతావని కోసం అందరూ భాగస్వాములు కావాలి

## స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**-పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం**
**-‘ఏక్ పేడ్ మా కే నామ్’లో భాగంగా మొక్కలు నాటిన మంత్రి**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
పరిశుభ్రత ప్రతి ఒక్కరి సమష్టి బాధ్యత అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. పరిశుభ్రమైన భారతదేశ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.గాంధీజయంతి పురస్కరించుకొని ‘స్వచ్ఛతా హీ సేవ--2026’లో భాగంగా ఢిల్లీలోనిచాణక్యపురియశ్వంత్ ప్యాలెస్ మార్కెట్‌లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో కేంద్ర గనుల శాఖ కార్యదర్శి కేశవ్ చంద్ర, మంత్రిత్వ శాఖ, ఎన్డీఎంసీ ఉన్నతాధికారులతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య



కార్మికులతో మాట్లాడి, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వారు చేస్తున్న సేవలను అభినందించారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు.రోడ్లు, మురుగు కాలువలు, బహిరంగ ప్రదేశాలు, జల వనరుల్లో చెత్త వేయవద్దని మంత్రి సూచించారు. భవనాలు, ఇతర ప్రాంతాల నుంచి వ్యర్థాలను బయటకు విసిరే అలవాటును మానుకోవాలన్నారు.నిరంతరప్రజా భాగస్వామ్యం, సమష్టి అవగాహనతోనే పరిశుభ్రత సాధ్యమని పేర్కొన్నారు.ప్రజల కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకుపారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచే విధులు నిర్వర్తిస్తారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని కోరారు. పరిశుభ్రతను నిత్యజీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా ‘ఏక్ పేడ్ మా కే నామ్’ కార్యక్రమం కింద కిషన్‌రెడ్డి, గనుల శాఖ కార్యదర్శి కేశవ్ చంద్ర, ఉన్నతాధికారులు మొక్కలు నాటారు. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడినపరిసరాలనునిర్మించుకోవాల్సిన బాధ్యతను ఈ కార్యక్రమం చాటిచెప్పిందని మంత్రి పేర్కొన్నారు.

# వర్షాభావ పరిస్థితులపై రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని, కరువు మండలాల ప్రతిపాదనలకు అవసరమైన సమాచారాన్ని అందించాలి: మంత్రి తుమ్మల

**లహైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: అక్టోబర్ 1:**
రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలను గుర్తించి, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని మండలం యూనిట్‌గా కరువు మండలాల ప్రతిపాదనలకు డిపార్ట్ మెంట్ సేకరించిన సమాచారాన్ని వారికి అందచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కేంద్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కరువు నిర్వహణ మార్గదర్శకాల ప్రకారం కేవలం వర్షపాతం లోటును మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, వర్షపాతం వ్యత్యాసం, ఎస్పీఐ
పొడి కాలం, విత్తిన విస్తీర్ణం, ఎన్డీవీ /ఎన్డీడబ్ల్యూవీ , వీసీఐ , నేల తేమ, రిజర్వాయర్ నిల్వలు, భూగర్భజల పరిస్థితులు, ప్రవాహ జలాలు, పశు గ్రాసం, తాగునీరు, ఉపాధి, వలసలు తదితర అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీనికి గాను వ్యవసాయశాఖ ద్వారా అందించాల్సిన నివేదికలను వారికి ఇవ్వాల్సిందిగా మంత్రి ఆదేశించారు. కరువు తీవ్రతను బహుళ సూచికల ఆధారంగా అంచనా వేసి, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలనతో పంట నష్టాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు.
సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 నుంచి 59 శాతం లోటు ఉంటే లోటు వర్షపాతంగా, 60 నుంచి 99 శాతం లోటు ఉంటే భారీ లోటుగా,



వర్షం పూర్తిగా లేకపోతే అత్యంత తీవ్రమైన పరిస్థితిగా పరిగణించాలని కరువు నిర్వహణ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. అదే విధంగా, సాగు విస్తీర్ణం సాధారణంతో పోలిస్తే 85 శాతం కంటే తక్కువగా ఉండటం కరువు పరిస్థితికి, 75 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండటం తీవ్రమైన కరువు పరిస్థితికి సూచికగా పరిగణించాలని పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు.
మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ 100 శాతం కొనుగోలు చేయాలి -- కేంద్రానికి మంత్రి తుమ్మల సూచన
మద్దతు ధర ప్రకటించడంతో కేంద్రం బాధ్యత అయిపోదని, ఆ మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చూడటం కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతే అని మంత్రి తుమ్మల అన్నారు. నిన్న కేంద్ర కేబినెట్ రబీ మార్కెటింగ్ సీజన్ 2027-28కు సంబంధించి కనీస మద్దతు ధరలను పెంచింది. ఇందులో కుసుమ పంటకు క్వింటాల్‌కు రూ.675, రేప్‌సీడ్--ఆవాలకు రూ.413, మసూర్‌కు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున పెంపు ప్రకటించింది.
ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పిఎస్ఎస్ లో ఆయా రాష్ట్రాలలో సాగవుతున్న పప్పుధాన్యాలు, నూనెగింజల మొత్తం ఉత్పత్తిలో నాఫెడ్ ద్వారా కేవలం 25 శాతం మాత్రమే సేకరిస్తుందని, అలా కాకుండా ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. మద్దతు ధర ప్రకటించడం మాత్రమే కాకుండా, రైతు పండించిన పంటను ఆ ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చిత్తశుద్ధితో కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రకటించిన మద్దతు ధరకు 100 శాతం పంటల సేకరణ జరిగినప్పుడే రైతులకు కలుగుతుందని ఆయన అన్నారు.
ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, మార్కెటింగ్ ఎండి రాహుల్ రాజ్ హార్టికల్చర్ ఎండి యాస్మిన్ బాషా పాల్గొన్నారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:**
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. పెరటాసి మాసంతో పాటు వరుస సెలవులు నేపథ్యంలో తిరుమలకు భక్తులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో టీటీడీ భక్తులకు ఎలాంటిఇబ్బందులుతలెత్తకుండానిరంతరాయంగా సేవలు అందిస్తోంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్ -1,2, నారాయణగిరి షెడ్లు, అక్టోపస్ సర్కిల్ వరకు బయట క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో అనునిత్యం పర్యవేక్షిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. అన్న ప్రసాదం విభాగం, ఆరోగ్య విభాగం, శ్రీవారి సేవా విభాగం, విజిలెన్స్ సిబ్బంది క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నారు.మరోవైపు టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో క్యూలైన్లలో మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తున్నారు. అదేవిధంగా చెత్త పేరుకుపోకుండా నిమిషాల వ్యవధిలో చెత్తను



తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య సిబ్బంది విశేష కృషి చేస్తున్నారు. కాగా, శ్రీవారి సేవకులు భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు, టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను భక్తులకు నిరంతరాయంగా అందిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేస్తున్నారు. అన్న ప్రసాద విభాగం సిబ్బంది అన్న ప్రసాదాలను ఎప్పటికప్పుడు వాహనాల్లో క్యూలైన్ల వద్దకు తరలించడం జరుగుతోంది.
టీటీడీ విజిలెన్స్ విభాగం ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని అంచనా వేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భక్తులు సౌకర్యవంతమైన దర్శనం



కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.
అదేవిధంగా వైద్య విభాగం ఆధ్వర్యంలో మొబైల్ క్లినిక్ నిరంతరాయంగా తిరుగుతూ అవసరమైన భక్తులకు వైద్య సహాయం అందించడం జరుగుతోంది. ఇదివరకే భక్తుల అధిక రద్దీని దృషిలో ఉంచుకుని ఎక్కువ మంది సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు అక్టోబర్ 1వ తేదిన వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా టీటీడీ రద్దు చేసిన విషయం విదితమే. టీటీడీ అధికారులు, సిబ్బంది, దర్శన క్యూలైన్లను నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ రాత్రింబవళ్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రమిస్తున్నారు.

# బైక్‌ను ఢీకొట్టి కాలువలో బోల్తా పడిన స్కూల్ బస్సు.. ముప్పై మంది విద్యార్థులకు గాయాలు

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

సవివరమైన వార్తా విశ్లేషణ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగిరిపల్లి మండలం వడ్లమాను వద్ద గురువారం నాడు ఒక స్కూల్ బస్సు బీభత్సం సృష్టించింది. అగిరిపల్లి నుంచి నూజివీడు వైపు వెళ్తున్న స్కూల్ బస్సు ముందు వెళ్తున్న ఆటోను ఓవర్‌టేక్ చేయబోయి, ఎదురుగా వస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది.

ఈ ప్రమాదం తీవ్రత కారణంగా అదుపుతప్పిన స్కూల్ బస్సు సమీపంలోని కాలువలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న దాదాపు 30 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి.

సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు మరియు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులైన విద్యార్థులను చికిత్స నిమిత్తం వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ల నిర్లక్ష్యం,



ఓవర్‌టేక్ చేసే ప్రయత్నమే ఈ భారీ ప్రమాదానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషదాన్ని నింపింది.

# రాజమండ్రిలో కాపు నేత కుటుంబంపై టీడీపీ నేత అనుచరుల వీరంగం - విచక్షణారహితంగా దాడి



**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

**రాజమండ్రి:**

రాజమండ్రిలో తీవ్ర కలకలం రేపిన ఈ దారుణ ఘటనకు సంబంధించి పోలీసులు అన్ని కోణాల్లోనూ అత్యంత లోతుగా విచారణ జరుపుతున్నారు. కాపు నేత చేగొండి హరిరామజోగయ్య కుమారుడి కుటుంబంపై టీడీపీ మాజీ డిప్యూటీ మేయర్ కుమారుడు వాసిరెడ్డి బాబీ తన అనుచరులతో కలిసి పథకం ప్రకారం తెగబడి దాడి చేసిన వైనంపై కూలంకషంగా వివరాలు సేకరిస్తున్నారు.

స్థానిక అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న చేగొండి కుమారుడు, కోడలు, మనవడు అలాగే వారి గుమస్తాపై నిందితులు ఏమాత్రం కనికరం లేకుండా విచక్షణారహితంగా దాడి చేశారని బాధితులు పోలీసులకు స్పష్టమైన ఫిర్యాదు అందించారు. అపార్ట్‌మెంట్‌లోని ఒక మహిళ పట్ల వాచ్‌మెన్ అత్యంత అసభ్యంగా మరియు మర్యాద హీనంగా ప్రవర్తించాడని ప్రశ్నించడం, ఆపై పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేయడమే ఈ భారీ ఘర్షణకు మరియు దాడికి ప్రధాన కారణమని లోతుగా చేసిన విచారణలో వెల్లడవుతోంది.

ఈ ఘటనకు సంబంధించి పూర్తి వాస్తవాలను రాబట్టేందుకు మరియు నిందితుల పాత్రను నిర్ధారించేందుకు పోలీసులు సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించి, దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై తగిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు విచారణను మరింత ముమ్మరం చేశారు.

# గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న మాంసం దుకాణాలు, వైన్స్ బంద్

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

అమరావతి:మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు మరియు వైన్ షాపులు పూర్తిగా బంద్ కానున్నాయి. ఈ మేరకు సంబంధిత అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

పశువుల వధశాలలతో పాటు అన్ని రకాల మాంసం విక్రయ కేంద్రాలను మూసివేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ఈ బంద్ అమలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నిబంధనల అమలులో అధికారులకు వ్యాపారులు, ప్రజలు పూర్తిగా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 2న మాంసం దుకాణాలు, వైన్ షాపులు మూతపడనున్నాయి.




# వైతాపూర్ దుర్గమ్మ దేవాలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు సర్పంచ్ తలారి నాగమణి రాజేష్

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపుర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ అభ్యర్థన మేరకు గ్రామ పంచాయతీ మరియు స్వచ్ భారత్ మిషన్ నిధుల నుండి మైతాపూర్ దుర్గమ్మ దేవాలయం వద్ద నూతన మరుగుదొడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు కావడం జరిగింది.. దీనికి సహకరించిన గ ఎమ్మెల్యే కి, ఎంపీడీఓ చిరంజీవి కి మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు ప్రజలు కృతజ్ఞతలుతెలిపారు



# మైతాపూర్ అంగన్వాడి సెంటర్ -1,లో పోషణ మాసం కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ అంగన్వాడీ సెంటర్ -1 టీచర్ బంతి ఆధ్వర్యంలో నిర్వహించిన "పోషణ మాసం" కార్యక్రమంలో భాగంగా ఈరోజు చిన్నారులకు అక్షరాభ్యాసం తో పాటు బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి తలారి నాగమణిరాజేష్, ఐసీడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి, వార్డ్ సభ్యులు నేమిల్ల లత స్వామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, అంగన్వాడీ టీచర్ లు పద్మలత,శాంత,మమతఆశవర్కర్స్శంకరమ్మ,గంగనర్సు,తులసి మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉంది.దేశ సంస్కృతి సంప్రదాయాలు దేశ గౌరవం కాపాడే బాధ్యత విద్యార్తులది..

## -జగిత్యాల ఉమెన్స్ కాలేజీలో మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

జగిత్యాల విమెన్స్ డిగ్రీ కళాశాల (అటానమస్) ఫ్రెషర్స్ డే ( అవురా -2026) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలుతెలిపి ,వారిని ఉద్దేశించి మాట్లాడిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

మహిళ డిగ్రీ కళాశాల లో 5.5 కోట్ల తో నిర్మించిన నూతన భవనం త్వరలో ప్రారంభం.. స్వయం ప్రతిపత్తి డిగ్రీ కళాశాల లో నూతన విద్యాకోర్సులు విద్యార్థులు ఉపయోగించుకోవాలి. బ్యాంకింగ్ ఫైనాన్స్,బస్సీ హెల్త్ కేర్ వంటి నూతన విద్య కోర్సులతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు...నూతన సాంకేతికత చాట్ జీ పి టి తో పాటు గురువుల బోధనలు కూడా ముఖ్యమే. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం..

1 కోటి నిధులతో ఉర్దూ ఘర్ భవన నిర్మాణ పనులుత్వరలోప్రారంభంకానున్నాయివిద్యార్థినులు



ఆత్మస్థైర్యం,మనో బలం తో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు

**ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

ఈకార్యక్రమంలోకౌన్సిలర్తిరుమలయ్య,రోటరీక్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,టివి సూర్యం ,రాజు , ప్రిన్సిపాల్ రామకృష్ణ ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గంగారెడ్డి,సారంగాపూర్ సర్పంచులు ఫోరం సొల్లు సురేందర్,జగిత్యాల రాయికల్ మండలకాంగ్రెస్‌పార్టీఅధ్యక్షులుబాలముకుందం రవీందర్‌రావు,నాయకులుహరికిషన్‌రావు,సర్పంచ్ లుశేఖర్,రాజు,ఉపాధ్యాయులుమల్లికార్జున్,సునీత






,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

# సౌదీ అరేబియా జెడ్డా భారత కాన్సులేట్ జనరల్,లో జరిగిన 11వ ఆయుర్వేద దినోత్సవం

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

సౌదీ అరేబియా భారత కాన్సులేట్ జనరల్, జెడ్డా ఆధ్వర్యంలో 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని 2026 సెప్టెంబర్ 29న కాన్సులేట్ ప్రాంగణంలో నిర్వహించారు.

ఈ ఏడాది ఆయుర్వేద దినోత్సవం "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం" (ఆయుర్వేద ఫర్ ఏ హెల్తయర్ టుమారో ) అనే ప్రధాన థీమ్‌తో పాటు "ఒకే ఆరోగ్యం -- ఒకే భవిష్యత్తు (వన్ హెల్త్ , వన్ ఫ్య)" అనే విస్తృత దృక్పథంతో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భారతదేశానికి చెందిన గొప్ప ఆయుర్వేద సంప్రదాయాన్ని, ఆధునిక కాలంలో సమగ్ర ఆరోగ్యం, వ్యాధుల నివారణ, సమతుల్య జీవనశైలి మరియు సంపూర్ణ శ్రేయస్సులో ఆయుర్వేదానికిఉన్న ప్రాధాన్యతను వివరించారు.

ఈ వేడుకలకు పద్మశ్రీ శ్రీమతి నౌఫ్ మార్వాయ్, అరబ్ యోగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మరియు ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షురాలు, వివిధ దేశాల కాన్సుల్స్ జనరల్ మరియు దౌత్య సమాజ ప్రతినిధులు, ఆరోగ్య--వెల్‌నెస్ రంగ నిపుణులు, విద్యావేత్తలు, వ్యాపార మరియు పారిశ్రామిక రంగ ప్రతినిధులు, భారతీయ సమాజ సభ్యులు తదితరులు




హాజరయ్యారు.కార్యక్రమంలో "హీలింగ్‌లో సామరస్యం (హార్మోనీ ఇన్ హీలింగ్ )" అనే అంశంపై చర్చ జరిగింది. సంప్రదాయ వైద్య విజ్ఞాన విధానాలు మరియు ఆధునిక వైద్య విధానాల మధ్య పరస్పర అవగాహన, సంభాషణకు ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా వివరించారు.

అలాగే "వన్ హెల్త్ , వన్ ఫ్యూచర్ " అనే భావనపై దృష్టి సారిస్తూ, వ్యక్తిగత ఆరోగ్యం, ఆరోగ్యకరమైన సమాజం మరియు మన చుట్టూ ఉన్న పర్యావరణం --- ఇవన్నీ పరస్పరం అనుసంధానమై ఉన్నాయని వివరించారు.

**ఆయుర్వేద ప్రదర్శన**

ఈ వేడుకల్లో 'ఆయుర్వేద ఎగ్జిబిషన్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో ఆయుర్వేద ఔషధాలు, ఆరోగ్య--వెల్‌నెస్ ఉత్పత్తులు, ఔషధ మొక్కలు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు, ఆయుర్వేదానికి సంబంధించిన సమాచార పత్రాలు మరియు ఇతర ఆరోగ్య సంబంధిత ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఆయుర్వేద మరియు వెల్‌నెస్ రంగంలోని వైవిధ్యాన్ని కూడా ఈ ప్రదర్శన ద్వారా ప్రతిబింబించారు.

జిద్ద కాన్సుల్ జనరల్ పహాద్ అహ్మద్ ఖాన్ సూరి గౌరవ అతిథులు, ప్రముఖులు మరియు ఇతర అతిథులు ప్రదర్శనను సందర్శించి, పాల్గొన్న నిపుణులు మరియు ఎగ్జిబిటర్లతో మాట్లాడారు అన్ని విషయాలను వివరంగా తెలపడంలో పహాద్ అహ్మద్ ఖాన్ సూరి ముఖ్య పాత్ర పోషించారు

అదనంగా, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఆయుర్ ఆహార్ (అయిర్ ఆహారం )' కార్యక్రమం ద్వారా ఆయుర్వేద జీవన విధానంలో సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన సంపూర్ణ ఆహారానికి ఉన్న ప్రాధాన్యతను వివరించారు.

# జగిత్యాల జిల్లాలో పోలీస్ యాక్ట్ 1861 అమలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తారోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్‌లు,సభలు,సమావేశాలునిర్వహించరదాని




,నిబంధనలకువిరుద్దిదంగాడి.జేవినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేకకార్యక్రమాలుచేపట్టరాదనిసూచించారు.

కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఈ ఉరుకుల పరుగుల జీవితంలో... మనం కోల్పోతున్నది ఏమిటి? "సమయం లేదు" అనే మాట!!

**"నేను జీవితం కోసం సంపాదిస్తున్నానా? లేకసంపాదించడంకోసంజీవితాన్నేకోల్పోతున్నానా?**

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి నోటా వినిపిస్తోంది. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి కళ్ళుమూసే వరకు ఉరుకులు, పరుగులే. డబ్బు సంపాదించాలి, జీవితంలో ఎదగాలి, పిల్లల భవిష్యత్తును బంగారంగా మార్చాలి అనే ఆలోచనతో ప్రతి మనిషి నిరంతరం పరుగులు తీస్తున్నాడు. కానీ ఈ పరుగులో మనం అసలు కోల్పోతున్నది ఏమిటో ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

డబ్బు సంపాదించడం తప్పు కాదు. మంచి జీవితం కోసం డబ్బు అవసరమే. అయితే డబ్బు కోసం జీవితాన్నే మర్చిపోవడం మాత్రం ఆలోచించాల్సిన విషయం. కుటుంబం కోసం సంపాదిస్తూ కుటుంబంతోనే సమయం గడపలేకపోతే ఆ సంపాదనకు అర్థం ఏమిటి?

పిల్లలకు మంచి చదువు, మంచి భవిష్యత్తు ఇవ్వాలని తల్లిదండ్రులు రోజంతా కష్టపడుతున్నారు. కానీ పిల్లలకు కావాల్సింది కేవలం డబ్బు, ఖరీదైన వస్తువులు మాత్రమే కాదు. తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయత, వారితో గడిపే కొంత సమయం కూడా వారికి ఎంతో అవసరం. ఒకప్పుడు తల్లిదండ్రులు, పిల్లలు కలిసి భోజనం చేసేవారు. కుటుంబ సభ్యులంతా ఒకచోట కూర్చొని మాట్లాడుకునేవారు. ఇప్పుడు ఒకే ఇంట్లో ఉంటూ కూడా ప్రతి ఒక్కరూ తమ తమ ఫోన్లలో, తమ తమ పనుల్లో మునిగిపోతున్నారు.

మన తల్లిదండ్రుల పరిస్థితి కూడా అంతే. మన



కోసం జీవితమంతా కష్టపడిన వారు వృద్ధాప్యంలో మనతో రెండు మాటలు మాట్లాడాలని, మనం కొంత సమయం తమ పక్కన కూర్చోవాలని కోరుకుంటారు. కానీ మన దగ్గర మాత్రం "సమయం లేదు". ఒకరోజు వారి కోసం సమయం కేటాయించాలనుకునే సమయానికి వారు మన మధ్య లేకపోతే? అప్పుడు మన దగ్గర మిగిలేది పశ్చాత్తాపం మాత్రమే.ఇదే పరిస్థితి మన ఆరోగ్యానికి కూడా వర్తిస్తుంది. సంపాదన కోసం ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాం. సమయం లేదని వ్యాయామం చేయడం లేదు, సరైన ఆహారం తీసుకోవడం లేదు, నిద్రకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. చివరికి సంపాదించిన డబ్బులో పెద్ద భాగం ఆసుపత్రి ఖర్చులకే వెళ్తోంది. ఆరోగ్యం ఉన్నప్పుడు సమయం లేదంటాం... అనారోగ్యం వచ్చినప్పుడు సమయం, డబ్బు రెండూ కావాలంటాం.మానవ సంబంధాలు కూడా క్రమంగా దూరమవుతున్నాయి. ఒకప్పుడు పక్కింటివారి కష్టసుఖాలు తెలిసేవి. బంధువులను తరచూ కలిసేవారు. ఇప్పుడు ఫోన్‌లో ఒక మెసేజ్, సోషల్ మీడియాలో ఒక శుభాకాంక్షతోనే బంధాలు ముగిసిపోతున్నాయి. మన పక్కనే ఉన్న మనిషిని పట్టించుకోకుండా, దూరంగా ఉన్నవారి జీవితాలను సోషల్ మీడియాలో చూస్తూ సమయం గడుపుతున్నాం.

నిజానికి జీవితం అంటే కేవలం సంపాదించడం కాదు. మనతో పాటు మన చుట్టూ ఉన్నవారిని సంతోషంగా ఉంచడం కూడా జీవితం. మనం ఎంత సంపాదించామన్నదికంటే, మన వల్ల ఎంతమంది సంతోషపడ్డారన్నదే చివరికి మన జీవితానికి విలువను ఇస్తుంది.

అందుకే ఈ ఉరుకుల పరుగుల జీవితంలో రోజుకు కనీసం కొంత సమయాన్ని కుటుంబానికి కేటాయిద్దాం.పిల్లలతోమాట్లాడుదాం తల్లిదండ్రుల పక్కనకూర్చుందాం.స్నేహితులనుపలకరించుదాం .మనఆరోగ్యాన్నికాపాడుకుందాం.అవసరమైనంత సంపాదిద్దాం...కానీ సంపాదించడంలో జీవితాన్ని కోల్పోకుండా జాగ్రత్తపడదాం.

ఎందుకంటే...

డబ్బు పోతే మళ్లీ సంపాదించుకోవచ్చు.

ఆస్తి పోతే మళ్లీ సంపాదించుకోవచ్చు.

కానీ గడిచిపోయిన సమయం మాత్రం తిరిగి రాదు.మన నుంచి దూరమైన మనుషులు కూడా ఎప్పుడూ తిరిగి రారు.

కాబట్టి ఈరోజు నుంచే ఒక్కసారి ఆలోచిద్దాం...

"నేను జీవితం కోసం సంపాదిస్తున్నానా? లేక సంపాదించడం కోసం జీవితాన్నే కోల్పోతున్నానా?"ఈ ప్రశ్నకు మన మనసు చెప్పే సమాధానమే మన జీవితానికి నిజమైన అర్థం.అని ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆదేపు రాజమౌళి అన్నారు

## ఎలుకల మందు తాగి చెరువులో దూకి ప్రేమ జంట ఆత్మహత్య

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
ఏపీ బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోనంగి గ్రామంలో ఒక తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన లావు విఘ్నేష్ (22), ఓ 15 ఏళ్ల బాలిక కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వారు తమ కుటుంబసభ్యుల వ్యతిరేకతను ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో మంగళవారం ఉదయం వీరిద్దరూ ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయారు. రాత్రంతా వివిధ ప్రాంతాల్లో గడిపిన అనంతరం, గురువారం ఉదయం కోనంగి గ్రామ శివారులోని చెరువు వద్దకు చేరుకున్నారు. తాము తీవ్ర నిర్ణయం తీసుకుంటున్నట్లు తమ బంధువులకు సెల్ ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బంధువులు కంగారుపడి అక్కడికి చేరుకునేలోపే, ఆ ప్రేమ జంట ముందుగా తెచ్చుకున్న ఎలుకల మందు తాగి ఒక్కసారిగా చెరువులోకి దూకారు.
ఈ ఘటనలో ఈత రాకపోవడంతో పాటు ఎలుకల మందు ప్రభావం కారణంగా ఇద్దరూ నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న



మార్టూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గజఈతగాళ్ల సహాయంతో నీటిలో నుంచి మృతదేహాలను వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాలలోనూ లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రేమ జంట బలవన్మరణంతో ఇరు కుటుంబాలలోనూ, ఆ గ్రామాలలోనూ తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## టాటా సంస్థ అద్భుత ఆవిష్కరణ: రైల్వే నిర్మాణంలో విప్లవాత్మక యంత్రం -- చైనా, జపాన్, అమెరికా దేశాలకు షాక్

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
భారతీయ ఇంజనీరింగ్ రంగంలో టాటా సంస్థ మరో చారిత్రాత్మక సంచలనానికి తెరతీసింది. రైల్వే నిర్మాణ రంగంలో ఎవరికీ అంతుచిక్కని అధునాతన సాంకేతికతతో సరికొత్త రైల్వే ట్రాక్ లేయింగ్ (పట్టాలు పరిచే) యంత్రాన్ని అభివృద్ధి చేసి ప్రపంచ దేశాలను నివ్వెరపరిచింది. సాంకేతిక రంగంలో ముందంజలో ఉన్న చైనా, జపాన్, అమెరికా వంటి అగ్రరాజ్యాలు సైతం విస్తుపోయేలా ఈ యంత్రం యొక్క పనితీరు ఉందని టెక్నాలజీ నిపుణులు ప్రశంసిస్తున్నారు.
సాధారణంగా రైల్వే లైన్ల నిర్మాణం అంటే నెలల తరబడి శ్రమతో కూడుకున్న పనుగా పేరుంది. అయితే, టాటా సంస్థ రూపొందించిన ఈ నెక్స్ట్-జెన్ ఆటోమేటెడ్ యంత్రం కేవలం కొన్ని గంటల్లోనే వేగంగా, అత్యంత కచ్చితత్వంతో రైల్వే పట్టాలను అమర్చగలదు. ఏకకాలంలో స్లీపర్లను అమర్చడం, రైల్వే పట్టాలను సరిగ్గా సరిపోల్చడం మరియు వాటిని గట్టిగా బిగించడం వంటి పనులన్నింటినీ ఈ భారీ యంత్రం స్వయంచాలకంగా పూర్తి చేస్తుంది.



ప్రపంచ దేశాల రైల్వే నిర్మాణ రికార్డులను తలకిందులు చేస్తూ భారత్ సాధించిన ఈ ఘనతపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. వందలాది మంది కార్మికులు చేసే పనిని ఈ ఒక్క యంత్రం క్షణాల వ్యవధిలో పూర్తి చేస్తుండటం విశేషం. భవిష్యత్తులో హై-స్పీడ్ రైల్వే ప్రాజెక్టుల నిర్మాణ వేగం మరింత పుంజుకోవడానికి ఈ సాంకేతికత గేమ్ ఛేంజర్‌గా మారనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ అద్భుత ఆవిష్కరణతో భారతీయ రైల్వే రంగం ప్రపంచ స్థాయికి చేరుకుందని చెప్పవచ్చు.

## దక్షిణాది భారత తొలి స్వాతంత్ర్య సమరయోధుడు, తెల్లదొరల పాలిట సింహం, గెరిల్లా యుద్ధ వీరుడు వడ్డె ఓబన్న రాజు గారి వర్ధంతి




**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
దక్షిణాది భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి, తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన అజేయ వీరుడు వడ్డె ఓబన్న రాజు. గెరిల్లా యుద్ధ తంత్రాలతో బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన మహానీయుడు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఈ ధీరుని త్యాగం చిరస్మరణీయమైనది.
చారిత్రక నేపథ్యం: దక్షిణాదిలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఎదురు నిలిచిన తొలి తరపు స్వాతంత్ర్య సమరయోధులలో వడ్డె ఓబన్న రాజు అగ్రగణ్యులు.
పోరాట పటిమ: గెరిల్లా యుద్ధ విధానాన్ని అనుసరిస్తూ శత్రువులకు ఎక్కడా అంతుచిక్కకుండా మెరుపు దాడిలు చేస్తూ తెల్లదొరలను వణికించారు.
వర్ధంతి సందర్భం: రాబోయే అక్టోబర్ 06, 2026 మంగళవారం నాడు వడ్డె ఓబన్న రాజు గారి వర్ధంతిని పురస్కరించుకుని వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరుగుతుంది.
"వడ్డెయ రాజుల ఐక్యత వర్ధిల్లాలి – జై వడ్డెర । జై జై వడ్డెర"

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల జీవోలను కొట్టేసిన హైకోర్టు






**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను హైకోర్టు కొట్టివేసింది. కోర్టు ఆదేశాల వివరాలు: మొత్తం రిజర్వేషన్ల శాతం 59 శాతానికి మించరాదని, ప్రభుత్వం జారీ చేసిన జీవోలు సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని కోర్టు స్పష్టం చేసింది.
ఎన్నికల ప్రక్రియ: ఎన్నికల ప్రక్రియను ఆరు వారాల్లోగా ప్రారంభించాలని, బీసీల జనగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్న పిటిషన్‌ను కోర్టు కొట్టేసిందని వార్తలు వెలువడ్డాయి. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రభావం: రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

## అనకాపల్లి జిల్లాలో రాజకీయ కలకలం: సొంత పార్టీ నాయకుల పనితీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
సవివరమైన వార్తా విశ్లేషణ:
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్థానిక రాజకీయ పరిణామాలు మరియు పార్టీ నేతల వ్యవహారశైలిపై తీవ్రస్థజిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా, మాకవరపాలెం పాఠశాల కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మద్దతుదారులు పరాజయం పాలవడంపై ఆయన బహిరంగంగానే మండిపడ్డారు. పార్టీకి పట్టున్న ప్రాంతంలో, ముఖ్యంగా పార్టీ అధ్యక్షులు లేదా బాధ్యులు ఉన్న సొంత గ్రామంలోనే టీడీపీ మద్దతుదారులు ఘోర ఓటమిని చవిచూడడం పట్ల ఆయన తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు.
?క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాల్సిన నాయకులు మరియు కేడర్ సరైన సమన్వయంతో పనిచేయకపోవడం వల్లే ఇలాంటి వ్యతిరేక ఫలితాలు వస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో ఓటమికి దారితీసిన పరిస్థితులు, స్థానిక నాయకుల నిర్లక్ష్యం మరియు బాధ్యతారాహిత్య ధోరణిపై



ఆయన ఆరా తీసినట్లు తెలుస్తోంది. పార్టీ సిద్ధాంతాలకు, ప్రజల నమ్మకానికి అనుగుణంగా నడుచుకోవాలని, లేనిపక్షంలో కఠిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన పరోక్షంగా హెచ్చరించినట్లు సమాచారం.
ఈ పరిణామం ఉమ్మడి విశాఖపట్నం జిల్లాతో పాటు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సొంత పార్టీలోనే నాయకుల పనితీరును స్పీకరే స్వయంగా బహిరంగంగా ఎండగట్టడం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది

## కోటప్పకొండ పుణ్యక్షేత్రంలో రెండో ఘాట్ రోడ్డు నిర్మాణానికి మరియు అభివృద్ధి నిధులకు వంద కోట్ల కేటాయింపు

**-- స్పందించకపోతే రాబోయే పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బుద్ధి చెబుతామన్న ప్రజల హెచ్చరిక**

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అత్యంత ప్రాశస్త్యం పొందిన నంబర్ వన్ తిరునాళ్లలో కోటప్పకొండ శ్రీ త్రికూటేశ్వర స్వామి వారి తిరునాళ్లు ప్రముఖ స్థానాన్ని కలిగి ఉన్నాయి. పల్నాడు జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన కోటప్పకొండకు నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. అయితే, మహాశివరాత్రి తిరునాళ్ల సమయంలో మరియు పర్వదినాల్లో కొండపైకి వెళ్లే ఒకే ఒక్క ఘాట్ రోడ్డుపై విపరీతమైన రద్దడి ఏర్పడుతోంది. ఈ క్రమంలో ప్రతి ఏటా వాహనాల రాకపోకల వల్ల ఇరుకైన రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని భక్తులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ నేపథ్యంలో ప్రమాదాలను నివారించడానికి మరియు భక్తుల ప్రయాణాన్ని సురక్షితంగా మార్చడానికి కోటప్పకొండపైకి రెండో ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఏపీ, తెలంగాణ సహా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రద్దడిని దృష్టిలో ఉంచుకుని రెండో ఘాట్ రోడ్డు




సెక్షన్‌ను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
అంతేకాకుండా, శ్రీ కోటప్పకొండతో పాటు పాప విమోచన స్వామి వారి క్షేత్రం, బాలకోటేశ్వర స్వామి వారి కాడికి మరియు పాత కోటేశ్వర స్వామి వారి ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి మొత్తం వంద కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయతలపెట్టిన మెట్ల మార్గాల నిర్మాణానికి 60 నుండి 80 కోట్ల రూపాయలు, అలాగే ఘాట్ రోడ్డు అభివృద్ధికి మరో 30 నుండి 40 కోట్ల రూపాయల నిధులను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పటికే ఈ మెట్ల మార్గాల నిర్మాణానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ (అటవీ శాఖ) నుంచి పర్యావరణ అనుమతులు సైతం లభించినట్లు సమాచారం.
అయితే, ఇప్పటికీ క్షేత్రంలో భక్తులకు కనీస




సౌకర్యాలైన మంచినీటి సౌకర్యం సరిగ్గా లేకపోవడం మరియు విద్యుత్ సౌకర్యం కూడా మెరుగ్గా లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే ఈ అత్యవసర అభివృద్ధి పనులు మరియు మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేనియెడల రాబోయే పంచాయతీ ఎన్నికలు, జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరియు కోటప్పకొండ భక్తులు తీవ్రంగా హెచ్చరిస్తూ తీర్మానం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వంద కోట్ల రూపాయల నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పెట్రోల్ భారాన్ని తగ్గించే సరికొత్త హైడ్రోజన్ టెక్నాలజీ: బస్సులు, కార్లు, బైకుల ప్రయాణం ప్రారంభం

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్): )**
భారతీయ రవాణా రంగంలో ఇంధన దిగుమతుల భారాన్ని పూర్తిగా తగ్గించేందుకు మరియు సామాన్యులకు ఊరటనిచ్చేందుకు సరికొత్త హైడ్రోజన్ సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో ప్రభుత్వం మరియు ప్రముఖ వాహన తయారీ సంస్థలు సంయుక్తంగా ఈ హరిత ఇంధన విప్లవానికి శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా కేవలం రైళ్లు మాత్రమే కాకుండా, ఇప్పుడు హైడ్రోజన్ ఇంధనంతో నడిచే బస్సులు, కార్లు, బైకులు మరియు ఇతర అన్ని రకాల మోటారు వాహనాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి.సాధారణ ఇంధన ఖర్చులతో పోలిస్తే ఈ కొత్త హైడ్రోజన్ టెక్నాలజీ ద్వారా ప్రయాణ ఖర్చులు అత్యంత కనిష్ట స్థాయికి పడిపోనున్నాయి. భవిష్యత్తులో ఒక్క లీటర్ లేదా కేజీ హైడ్రోజన్ ఇంధనంతో వాహనాలు ఏకంగా నూట యాభై నుంచి రెండు వందల కిలోమీటర్ల వరకు దూరం ప్రయాణించే అద్భుతమైన సామర్థ్యం ఉంటుందని సాంకేతిక నిపుణులు



స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా, పెట్రోల్ ధరలనుభారీగాతగ్గించిసామాన్యులకుఅందుబాటులోకి తీసుకురావడానికి ఈ సరికొత్త హైడ్రోజన్ ప్రత్యామ్నాయం ఒక బలమైన అస్త్రంగా మారుతోంది.పర్యావరణాన్ని కాలుష్యం నుంచి కాపాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా వస్తున్న ఈ వాహనాలు రోడ్లపైకి వస్తుండటంతో ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న ఈ సాంకేతికతతో భారత్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

## భారతదేశంలో తొలి సూర్యోదయపు కిరణాలు: అరుణాచల్ ప్రదేశ్ ఎందుకు దేశంలోనే అందరికంటే ముందు మేల్కొంటుంది

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
భారతదేశ భౌగోళిక వైవిధ్యం అద్భుతం. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు విస్తరించి ఉన్న ఈ విశాల దేశంలో పగలు మరియు రాత్రి సమయాల్లో ప్రాంతాలవారీగా తేడాలుంటాయి. అయితే, ప్రతిరోజూ మన దేశంలో సూర్యోదయం మొదటగా ఎక్కడ అవుతుందనే ప్రశ్న ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. దీనికి స్పష్టమైన సమాధానం 'అరుణాచల్ ప్రదేశ్'. ఈశాన్య భారతంలో ఉన్న ఈ రాష్ట్రం దేశంలోనే అత్యంత తూర్పున ఉండటంతో, సూర్యుడి తొలి కిరణాలు ఇక్కడే పడతాయి.

**సూర్యోదయ సమయం ఎప్పుడు ?**
భూమి తన చుట్టూ తాను తిరగడం వల్ల సూర్యోదయ సమయాలు మారుతుంటాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని మారుమూల ప్రాంతాల్లో, ముఖ్యంగా డాంగ్ లోయలో, సూర్యోదయం చాలా ముందుగానే అవుతుంది. సూర్యుడిని బట్టి చూస్తే, ఇక్కడ తెల్లవారుజామున సుమారు 4:30 గంటల



నుండి 5:00 గంటల మధ్యనే సూర్యోదయం అవుతుంది. అంటే, దేశంలోని ఇతర ప్రధాన నగరాల కంటే ఇక్కడ సుమారు రెండు గంటల ముందే సూర్యుడు ఉదయిస్తాడు.
అరుణాచల్ ప్రదేశ్ మరియు గుజరాత్ మధ్య తేడా:భారతదేశపు అత్యంత తూర్పు బిందువు (అరుణాచల్ ప్రదేశ్) మరియు అత్యంత పశ్చిమ బిందువు (గుజరాత్) మధ్య రేఖాంశాల వ్యత్యాసం సుమారు 30 డిగ్రీలు ఉంటుంది. ప్రతి ఒక డిగ్రీ రేఖాంశానికి సమయం దాదాపు 4 నిమిషాలు మారుతుంది. ఈ లెక్కన, అరుణాచల్ ప్రదేశ్‌లో సూర్యోదయం అయిన సుమారు రెండు గంటల తర్వాత (సుమారు 6:30 – 7:00 గంటలకు) గుజరాత్‌లో సూర్యుడు ఉదయిస్తాడు.

**ఒకే సమయం - రెండు గంటల తేడా:**
భారతదేశం మొత్తం మీద ఒకే ప్రామాణిక సమయం (భారతీయ ప్రామాణిక సమయం) అమలవుతుంది.ఇది ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ గుండా వెళ్లే 82.5ఢీ తూర్పు రేఖాంశాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. దీనివల్ల, అరుణాచల్ ప్రదేశ్ వాసులు వాస్తవ సూర్యోదయం కంటే సుమారు గంటన్నర నుండి రెండు గంటల ముందుగా తమ దైనందిన జీవితాన్ని ప్రారంభించాల్సి వస్తుంది. ఒకే దేశంలో ఉన్నా, దేశంలోని రెండు చివర్లలోని ప్రజల దైనందిన జీవన విధానంలో ఈ భౌగోళిక వాస్తవం వల్ల పెద్ద తేడా కనిపిస్తుంది.

## చంద్రబాబు సీఎం అయితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకృతి సహకరించదు - ప్రజల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాలు

**అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**
అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు, వర్షాభావంపై ప్రజల నుంచి రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడల్లా రాష్ట్రంలో ప్రకృతి సహకరించదని, సరిగ్గా వర్షాలు పడక కరువు పరిస్థితులు ఏర్పడతాయని ప్రజలలో ఒక బలమైన అభిప్రాయం వ్యక్తమవుతోంది.గత అనుభవాలను బట్టి చూస్తే, ఆయన పాలనలో ఎప్పుడూ వర్షాకాలంలోనూ వర్షాలు పడక సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని




ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో కూడా వర్షాలు పడక పోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని, దీనివల్ల అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రకృతి వైపరీత్యాలు, కరువు కాటకాలు వెంటాడుతున్న తరుణంలో ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రాష్ట్రవ్యాప్తంగా ఏయే ప్రాంతాల్లో కరువుతాండవిస్తోందోక్షేత్రస్థాయిలోపరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. కరువు మండలాలు మరియు జిల్లాలను తక్షణమే అధికారికంగా ప్రకటించి, రైతులకు సకాలంలో సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం , అక్టోబర్,02, 2026

www.trinetnews.com

## మన ఇల్లు ఓల్డ్ ఏజ్ హోమ్ నందు న్యాయ అవగాహన సదస్సు మరియు మెడికల్ క్యాంపు






అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):

జిల్లా కోర్టు వారి ఆదేశానుసారం గురువారం వయోవృద్ధుల దినోత్సవం ను పురస్కరించుకుని పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె. దీపా దైవ కృప మన ఇల్లు ఓల్డ్ ఏజ్ హోమ్ నందు న్యాయ అవగాహన సదస్సు మరియు మెడికల్ క్యాంపు లను నిర్వహించి హోం నందు గల వయోవృద్ధులకు బిపి షుగర్ ఇతర కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ న్యాయ సేవాధికార చట్టం, వయోవృద్ధుల చట్టం మరియు అనేక ఇతర చట్టాల గురించి వివరించారు. అంతేకాకుండా మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా వయోవృద్ధులకు కావలసిన సేవలను వారు సద్వినియోగంచేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె.దీపా దైవ కృప, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.సత్యనారాయణ మరియు డాక్టర్ మహోన్నత్, నూతలపాటి అప్పలకొండ ఇతర న్యాయవాదులు వి సుబ్రహ్మణ్యం, మడికి రాంబాబు, ఎస్.విశాలాక్షి, ఎస్.దుర్గారావు ఎ.ప్రభుజి, వి.వి.ఎస్ మూర్తి, వై.యు.వి. గణేష్ ,కె.ఎం.ఎల్.గణేష్ మరియు పారా లీగల్ వాలంటీర్లు ఎన్. అప్పలకొండ యు .భాస్కర్ కే.వీ.పీ .లక్ష్మి ఎన్.హర్ష మన ఇల్లు సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా.... మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రదర్శన

## గాంధీజీ ఆశయాలను స్మరిస్తూ... మద్యపాన రహిత సమాజం కోసం కదులుదాం

(పెద్దాపురం, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):

మద్యం మాదక ద్రవ్యాలు వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం బి ఎస్ ఆర్ డిగ్రీ జూనియర్ కళాశాల విద్యార్థులతో కాలేజీ నుండి మెయిన్ రోడ్లో తిరుపతి సెంటర్ వరకు మద్యం మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా మద్యం మాదక ద్రవ్యాలు వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్ సూర్యనారాయణ, బి ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మొయిల్ల నూకరాజు, మొయిల్ల రాంబాబు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సమాజంలో పెరిగిపోతున్న మద్యపాన మహమ్మారిపై, దాని వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు, గాంధీజీ ఎల్లప్పుడూ సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని బలంగా సమర్థించారు. మద్యం మనిషి నైతికతను, విచక్షణా జ్ఞానాన్ని నశింపజేస్తుందని ఆయన బలంగా నమ్మారని అన్నారు, మద్యం,




గంజాయి సేవించడం వల్ల లివర్ సిరోసిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ మరియు మానసిక ఒత్తిడి వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి అని అన్నారు, మద్యానికి బానిసైన వారి ఇళ్లలో ఆర్థిక ఇబ్బందులు, గృహ హింస పెరిగిపోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పిల్లలభవిష్యత్తుఅంధకారమవుతోంది అని అన్నారు మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. సమాజంలో జరిగే అనేక ఘోర నేరాలకు, అత్యాచారాలకు మద్యపానమే ప్రధానకారణమౌతోందనీఅన్నారు,సంపాదనలో సింహభాగం మద్యం కోసమే ఖర్చు చేయడం వల్ల పేదరికం మరింత పెరుగుతోంద నీ గాంధీ జయంతి కేవలం ఒక ఉత్సవం కాదు, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టే రోజు. యువత మత్తు కి గంజాయి పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన నవసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రతి గ్రామంలోనూ, పట్టణంలోనూ మద్యపాన వ్యతిరేక చైతన్యాన్ని తీసుకురావడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో మద్యం మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ పిఠాపురం మండల కన్వీనర్ వనపర్తి సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే. సింహాచలం, బి ఎస్ ఆర్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ పి .సూర్య ప్రకాశరావు, కాలేజీ సిబ్బంది అభి, ఎం. నాగేశ్వరరావు, శివ, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తిపూడిలో ఘనంగా 'పేదల సేవలో 2.0' కార్యక్రమం

## ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహణ**

అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):

కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడిలో 'పేదల సేవలో 2.0' కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పేదలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను మరింత చేరువ చేయడమే 'పేదల సేవలో 2.0' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబాలకు మేలు జరుగుతోందని పలువురు లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, ప్రత్తిపాడు



నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్, బద్ది రామారావు, గాబు కృష్ణమూర్తి, సాదనాల లక్ష్మీబాబు, తుని ఆత్మ జోన్ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,శంఖవరం మండలం జనసేన అధ్యక్షఉపాధ్యక్షులు గాబు సుభాష్, తలపంటి బుజ్జి, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రవరం లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో విస్తృత గ్రామ సేవా

ఏలేశ్వరం అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా, భద్రవరం గ్రామంలో ప్రత్యేక గ్రామ సేవా కార్యక్రమం నిర్వహించబడింది.

కళాశాల విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడం,గ్రామీణప్రజలకు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, స్థిరమైన వ్యవసాయ విధానాలపైఅవగాహన కల్పించడం ఈ కార్యక్రమముఖ్యఉద్దేశమని కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో 80 మంది ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు, 6 మంది అధ్యాపకులు పాల్గొని గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను తొలగించి, తడి-పొడి చెత్తను వేరు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, జీవవైవిధ్య పరిరక్షణ, పశువుల ఎరువు (ఫార్మ్ యార్డ్ మాన్యూర్) తో సేంద్రియ



వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన గ్రామం – ఆరోగ్యకరమైన సమాజం, ప్లాస్టిక్ తగ్గిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం"బి అనే సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సేవా కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అభినందించారు. విద్యార్థులు సమాజ సేవలో పాల్గొనడం అభినందనీయమని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ,






కూటమి నేత జిగటాపు సూరిబాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, అధ్యాపకులు డా. మదీనా, డా. శివప్రసాద్, డా. బంగార్రాజు, సతీష్, ఏసు, ధర్మరాజు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## లింగవరం కొలనిలో ఘనంగా దేవీ నవరాత్రుల పందిరి రాట మహోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన వైసిపి ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు

అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):

లింగవరం కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నవరాత్రి మహోత్సవాల పందిరి రాట కార్యక్రమం 3వ వార్డు మాజీ కౌన్సిలర్ జువ్వన వీర్రాజు వీర రాఘవమ్మ దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగాఈ పందిరి కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిడగం వెంకటేశ్వరరావు,బదిరెడ్డి గోవింద్, దత్తి రాజా, రాచర్ల రమేష్, కృష్ణార్జునుడు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## దేవి చౌక్ అమ్మవారి పంచాయతీ ఎమ్మెల్యే దృష్టికి..

## అమ్మవారి సేవలో రాజకీయమా..?

గోకవరం: అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):

గోకవరంలో సుమారు 25 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు జరుగుతున్న వేళ ఆలయ సేవా కార్యక్రమాల విషయంలో వివాదం తెరపైకి వచ్చింది. అమ్మవారి సేవకుడు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుపై కొందరు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ అమ్మవారి భక్తుడు వరసాల ప్రసాద్ ఆరోపించారు.

ఇదే విషయంపై గత మూడు రోజులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి వెళ్లిందంటూ ఆరోపణలు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి.

గత నాలుగు సంవత్సరాలుగా కంబాల శ్రీనివాసరావు అమ్మవారి ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో తనవంతు సహకారం అందిస్తూ వస్తున్నారని ప్రసాద్ తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులతో పాటు విజయదశమి అనంతరం అమ్మవారి ఊరేగింపునకు ఉపయోగపడేలా సుమారు రూ.50 లక్షల వ్యయంతో రథాన్ని తయారు చేయించి అమ్మవారికి సమర్పించారని పేర్కొన్నారు. ఇటీవల కూడా గోకవరం డ్రైవర్స్ కాలనీలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తానని కంబాల ప్రకటించినట్లు స్థానిక మీడియా కథనం వెల్లడించింది.



ప్రతి సంవత్సరం విజయదశమి సందర్భంగా కంబాల శ్రీనివాసరావు దంపతులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించేవారని వరసాల ప్రసాద్ పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది పూజల విషయంలో మార్పులు చేయడం వెనుక కక్ష సాధింపు ధోరణి ఉందని ఆయన ఆరోపించారు. ఆలయ సేవా కార్యక్రమాల్లో రాజకీయాలకు తావివ్వకుండా భక్తులందరినీ సమానంగా చూడాలని కోరారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న వారిని చిన్నచూపు చూడటం సరికాదని, వ్యక్తిగత విభేదాలను అమ్మవారి ఉత్సవాలకు దూరంగా ఉంచాలని వరసాల ప్రసాద్ అన్నారు. కంబాల శ్రీనివాసరావు అనేక సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం కాకముందే





ఆలయ వ్యవహారాల్లో రాజకీయ వాతావరణం నెలకొనడం భక్తుల్లో చర్చనీయాంశంగా మారిందని ప్రసాద్ అన్నారు. దసరా మహోత్సవాలు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు అమ్మవారి సేవకులు, కమిటీ సభ్యులు, భక్తులందరూ ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

అమ్మవారి సేవలో విభేదాలకు చోటు లేకుండా.. అందరూ ఒక్కటై దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలన్నదే భక్తుల ఆకాంక్షగా ఆయన పేర్కొన్నారు.

## జె అన్నవరంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం

అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):

పద్మావతి ప్రత్తిపాడు ప్రాజెక్టు సిడిపిఓ, టిడిఆర్ ఆదేశాలమేరకు ఏలేశ్వరం మండలం జే అన్నవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అంగన్వాడీ ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కె సునీత మాట్లాడుతూ తల్లులకు అంగన్వాడీ ద్వారా అందుతున్న సేవలు, పిఎంఎంవివై, ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్, వ్యాధి నిరోధక టీకాలు, మెటర్నల్ కేర్, న్యూట్రిషన్ మరియు మహిళా సాధికారత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పి సుజాత కె. వీరప్రబావతి అంగన్వాడి వర్కర్స్ తల్లులు పిల్లలు పాల్గొన్నారు



## మెగా యూత్ ఫోర్స్ ఏలేశ్వరం మండల అధ్యక్షుడిగా- దుర్గాప్రసాద్



అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):

మెగా యూత్ ఫోర్స్ ఏలేశ్వరం మండల అధ్యక్షుడిగా నియమితులైనందుకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మెగా కుటుంబంలో తను ఒక సభ్యుడిగా అవకాశం కల్పించిన బాబి అన్నయ్యకు రుణపడి ఉంటానని, జనసేన పార్టీ బలోపేతానికి, మెగా యూత్ ఫోర్స్ ద్వారా యువతను చైతన్యపరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు బాధ్యతగా పనిచేస్తానని, కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

## చంద్రబాబూ...బీసీలను మభ్యపెట్టడానికే 34% రిజర్వేషన్ల జీవోలనా?

**--న్యాయపరమైన అడ్డంకులు తెలిసినా మళ్లీ అదే విధానం ఎందుకు?**
**--కోర్టులో నిలిచేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**
**--వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురామ్**



జగ్గంపేట అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలను హైకోర్టు కొట్టివేయడం బాధాకరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. గతంలో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన అభ్యంతరాలు వచ్చిన విషయం తెలిసినప్పటికీ, వాటిని అధిగమించేలా అవసరమైన చట్టపరమైన, గణాంక ఆధారాలను సిద్ధం చేయకుండా మళ్లీ జీవోలు తీసుకురావడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ 176 తీసుకొచ్చిందని రఘురామ్ గుర్తుచేశారు. న్యాయపరమైన సవాళ్లు ఎదురైనప్పటికీ బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై జీవోలు ఇవ్వడం మాత్రమే కాకుండా, అవి న్యాయస్థానాల్లో నిలిచేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సినబాధ్యతప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల సమయంలో బీసీలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం కాకుండా, వారికి శాశ్వతమైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలు ఓటు బ్యాంకు కాదని, పాలనలో భాగస్వాములని అన్నారు. సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని రఘురామ్ స్పష్టం చేశారు. బీసీలను'బ్యాక్‌వర్డ్ క్లాసెస్'గా మాత్రమే కాకుండా సమాజానికి వెన్నెముకగా గుర్తించి వారి సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం , అక్టోబర్,02, 2026
www.trinetnews.com

# ఆపదలో ఉన్న కుటుంబానికి లిటిల్ స్టార్స్ ట్రస్ట్ చేయూత



**పిఠాపురం, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

పిఠాపురం పట్టణంలోని మంగయమ్మరావు పేటలో ఇటీవల అనారోగ్యంతో భర్తను కోల్పోయి, కుటుంబ పోషణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక కుటుంబానికి లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపదలో అండగా నిలిచారు. ఈ సందర్భంగా గురువారం బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి కొంతమేర ఆర్థిక, ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్మన్ టి.కామేశ్వరరావు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి మండపేటకు చెందిన యమ్. జ్యోతి మరియు వారి స్నేహితులు సహకరించారు. తమ వంతు సహాయాన్ని అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వారికి లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం ద్వారా వారిలో ధైర్యం, భరోసా కల్పించడమే తమ సేవా సంస్థ లక్ష్యమని ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు. సమాజంలోని దాతలు, సేవాభిమానులు ముందుకు వచ్చి ఇలాంటి కుటుంబాలకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. "మీ సహాయం ఒక కుటుంబానికి భరోసా...మీ చేయూత ఒక జీవితానికి ఆశ" అనే సందేశంతో ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు.

# గాంధీ జయంతి రోజు మాంసాహారం విక్రయాలు బంద్




**గొల్లప్రోలు, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అక్టోబర్ 2న గొల్లప్రోలు పట్టణంలో మాంసాహార విక్రయాలను నిషేధించినట్లు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జంతువధశాలను మూసివేయడంతో పాటు మాంసం, చికెన్, చేపల వ్యాపారులు తమ దుకాణాలను మూసివేయాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లు సైతం మాంసాహార విక్రయాలను నిలిపివేయాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రావి ఆకుపై గాంధీజీ చిత్రపటం..





**గొల్లప్రోలు, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

గాంధీ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు, గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలజీవశాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. రావి ఆకుపై మహాత్మా గాంధీ చిత్రపటాన్ని లీఫ్ కార్వింగ్ కళ ద్వారా చెక్కారు. అనంతరం ఆ చిత్రాన్ని విద్యార్థులకు చూపించి గాంధీజీ జీవితం, దేశానికి ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా గోవిందరాజులను జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీసభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# ఎరికిరెడ్డి నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పర్వత

**--వేలంకలో స్వర్గీయ ఎరికిరెడ్డి నాగమణి చిత్రపటానికి పలువురు నివాళులు..**

**--పలువురు నాయకులు కుటుంబ సభ్యులకు పరామర్శ..**





**కిర్లంపూడి,(యజ్ఞ ) అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎరికిరెడ్డి నాగమణి కుటుంబ సభ్యులను, వారి అల్లుడు జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ముందుగా నాగమణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్, కిర్లంపూడి తాజా మాజీ ఎంపీపీ తోట రవి, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు భూపాలపట్నం ప్రసాద్, చదరం చంటిబాబు, జగ్గంపేట ఏఎంసీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు, కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, చిల్లంగి యువ నాయకులు కాళ్ళ వెంకటేష్, నాయకులు దాసరి రమేష్, అడబాల శ్రీను, ఉమ్మిడి వెంకటరమణ, యల్లపు శివ, ప్రైమ్ 9 టీవీ రిపోర్టర్ ప్రతి శ్రీనివాసరావు (వాసు), ఆర్ టీవీ రిపోర్టర్ బూతుకూరి బాలకృష్ణ (బాలు)తో పాటు పలువురు జర్నలిస్టులు, పలువురు నాయకులు, ఎరికిరెడ్డి కుటుంబం సభ్యులు నాగమణి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# జనసేనలోకి లారీ యూనియన్ సభ్యులు



**(సామర్లకోట, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

సామర్లకోట పట్టణం 10వ వార్డులో స్థానిక జనసేన నాయకులు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు సరోజ వాసు,సూరజ్ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ కి చెందిన సామర్లకోట లారీ యూనియన్ ఆఫీస్ మాజీ ట్రెజర్ పబ్బు వేణు తన అనుచరులతో కలిసి కార్యకర్తలు గురువారం జనసేన పార్టీలో చేరారు. కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మరియు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గ మాట్లాడుతూ.. పెద్దాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ గాఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయానికి పాత, కొత్త తరం నాయకులు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహసీల్దార్, కార్మిక శాఖ కార్యాలయాల ఎదుట సీఐటీయూ ధర్నా

## భవన నిర్మాణ కార్మికులకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్






**(పెద్దాపురం,అక్టోబర్ 01,యజ్ఞ న్యూస్)**

బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్బోర్డు ద్వారా కార్మికులకు నిజమైన ప్రయోజనం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దాపురం తహసీల్దార్ కార్యాలయం, కార్మిక శాఖ కార్యాలయాల ఎదుట ఏపీ బిల్డింగ్ అండ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చింతల సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల సుదీర్ఘ పోరాటాల తరువాత 2026 మార్చి 1 వ తేది నుండి బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పున:ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, కాని గతంలో అమలు జరిగిన సంక్షేమ పథకాలన్నింటిని తిరిగి ప్రారంభించకుండా కేవలం కొన్ని ప్రయోజనాలు మాత్రమే అందిస్తున్నని అన్నారు. ఆచరణలో అత్యధిక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు ద్వారా సమకూరే ప్రయోజనాల కోసం దూరంగా ఉండిపోవాల్సి వస్తుందని అన్నారు. అదేవిధంగా గతంలో వెల్ఫేర్ బోర్డులో నమోదుచేసుకున్న కార్మికుల్లో 5 సంవత్సరాల కాలం నిండి వెల్ఫేర్ బోర్డు ద్వారా ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు జరగని కారణంగా కార్మికులు తమ పేర్లను అత్యధిక మంది రెన్యూవల్స్ చేసుకోలేదని అన్నారు. ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును తిరిగి ప్రారంభించిన తరువాత వెల్ఫేర్ బోర్డులో రెన్యూవల్స్ చేసుకోని కార్మికులకు రెన్యూవల్స్ చేసుకునే అవకాశం కల్పించడాన్ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. కానీ ఆన్లైన్లో రెన్యూవల్స్ చేసుకోవాలనడం కార్మికులందరికీ ఆచరణీయం కాదని, అత్యధిక మంది కార్మికులకు మెబైల్ ఫోన్లపై సరైన సాంకేతిక అవగాహనలేదని తెలిపారు. కార్మికశాఖ ఆన్లైన్ ప్రోత్సహించడంతో పాటు ఆఫ్ లైన్ కూడా అనుమతించాలని కోరారు.

వెల్ఫేర్ బోర్డులో 4,500 కోట్లకు పైగా నిధులు ఉన్న కార్మికులకు నిరుపయోగంగా ఉన్నదని, నిర్మాణ రంగంలో ప్రమాదాల సంఖ్య గణనీయం పెరిగిందని వాటికీ నిధులు ఉపయోగించాలని కోరారు. ఈ సమస్యలపై అక్టోబర్ 8 వ తేదీన కార్మిక శాఖ మంత్రి ఇంటికి రాయబారం గా వెళుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు, గడిగట్ల సత్తిబాబు, క్రాంతి కుమార్, సూరిబాబు, కె నాగు, పాండవగి పెయింటింగ్ యూనియన్ నాయకులు వడ్డి సత్యనారాయణ, నీల్లం శ్రీను, కరణం అప్పారావు, గునురి రమణ, మరిడమ్మ తల్లి బిల్డింగ్ పెయింటింగ్ యూనియన్ నాయకులు తైనాలా శ్రీను, రాజమండ్రపు రామారావు, ప్రైవేట్వ ఎలక్ట్రికల్ వర్కర్ యూనియన్ చింతల సత్యనారాయణ, అధ్యక్షులు తాడిశెట్టి గంగ, అలీ, రాజు, రాంప్రసాద్, రమేష్, బాషా, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 8న చలో రామచంద్రపురం జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ.

## కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను . కలవనున్న భవన నిర్మాణ కార్మికులు

**సంక్షేమ బోర్డు పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని వినతి**






**కాకినాడ జిల్లా తుని అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)**

తుని: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తునిలో భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు.

తుని ఎమ్మార్వో కార్యాలయం మరియు లేబర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు:

1. ప్రమాదాల్లో మరణించిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు సంక్షేమ బోర్డు ద్వారా రూ.10 లక్షల పరిహారం అందించాలి.
2. 50 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.5,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
3. గతంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలైన అంగవైకల్య సహాయం, ఉచిత వైద్య సేవలు, వైద్య ఖర్చుల బిల్లుల చెల్లింపు తదితర పథకాలను పునరుద్ధరించి పూర్తిస్థాయిలో అమలు చేయాలి.
4. భవన నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్, గుర్తింపు కార్డుల రెన్యువల్ ప్రక్రియను ఆన్లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా నిర్వహించే అవకాశం కల్పించాలి.
5. 2020లో స్క్రూటినీ పూర్తయిన క్లెయిమ్‌లన్నింటినీ వెంటనే పరిష్కరించి, కార్మికులకు రావాల్సిన సంక్షేమ ప్రయోజనాలను అందించాలి.
6. క్లెయిమ్‌లను ఆన్లైన్‌లో మాత్రమే కాకుండా ఆఫ్‌లైన్‌లో కూడా స్వీకరించి, కార్మికులకు సులభమైన విధానాన్ని అమలు చేయాలి.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సంక్షేమానికి సంబంధించిన పథకాల అమలులో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. కార్మికులు సంవత్సరాలుగా చెల్లించిన సంక్షేమ నిధులు కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని కోరారు.

అక్టోబర్ 8న చలో రామచంద్రపురం

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకెళ్లేందుకు అక్టోబర్ 8న చలో రామచంద్రపురం కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. మంత్రి సుభాష్‌ను కలిసి సంక్షేమ బోర్డు పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పెండింగ్ క్లెయిమ్‌లను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు, ఎలక్ట్రికల్ కార్మికులు, కార్పెంటర్ కార్మికులు మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

చలో రామచంద్రపురం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

అనంతరం తుని ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీను గారికి, తుని లేబర్ కార్యాలయ అసిస్టెంట్ నందకిషోర్ గారికి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నందీశ్వరుడు, సిఐటియు నాయకులు నక్కెళ్ళ శ్రీనివాస్, నాగేశ్వరరావు, రమణ, కృష్ణ, గణేష్, ఎలక్ట్రికల్ సంఘం నాయకులు విశ్వనాథం, సత్తిబాబు, గోవింద్, కార్పెంటర్ సంఘం నాయకులు కృష్ణ . బ్రహ్మాజీ. శివ బాలాజీ బాబ్జి. తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసి, కార్మికుల హక్కులను కాపాడాలని నాయకులు డిమాండ్

# పేదల కలలు సాకారం చేయడమే లక్ష్యం...

## పిఠాపురం నియోజకవర్గంలో రూ.1,500 కోట్లతో అభివృద్ధి పనులు









**గొల్లప్రోలు, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్):**

పేదల ప్రతి కలను సాకారం చేయడమే ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ లక్ష్యమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ జిల్లా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో నిర్వహించిన 'పేదల సేవలో 2.0' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. సాయి ప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో, జ్యోతుల శ్రీనివాస్ సహకారంతో గ్రామ ప్రజలకు రూ.1.50 లక్షల విలువైన తడి, పొడి చెత్త డస్ట్‌బిన్లను పంపిణీ చేశారు.

పిఠాపురం నియోజకవర్గంలో సుమారు రూ.1,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మోడల్ విలేజ్ డెవలప్‌మెంట్,ఆరోగ్యకార్యక్రమాలు, కుట్టుమిషన్ల పంపిణీ, క్రీడా మైదానాల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన తదితర కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎస్ఆర్, పీ4 కార్యక్రమాల ద్వారా రూ.9 కోట్లతో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు.

అభివృద్ధిపై విమర్శలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని తుమ్మల రామస్వామి బాబు సూచించారు. 26 పేజీల నివేదికలో పేర్కొన్న అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1,500 కోట్ల నిధుల సమీకరణకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాడా ఏపిడి వసంత మాధవి, ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం.





మహబూబాబాద్ జిల్లా( వార్తా లోకం ప్రతినిధి అక్టోబర్ 01)

అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ, మహిళా, శిశు, వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మహబూబాబాద్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముందు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల కోసం నిర్వహించిన "తొలిముద్ద" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పాల్గొని చిన్నారులకు స్వయంగా ఆహారం అందించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధి కోసం అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

అనంతరం నిర్వహించిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

శాసనమండలి సభ్యులు తక్కేళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, వయోవృద్ధుల అనుభవం, సూచనలు సమాజాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. వారి హక్కుల రక్షణకు చట్టాలు ఉన్నప్పటికీ, కుటుంబాల్లో మానవీయ విలువల ద్వారానే వారికి నిజమైన భద్రత, ఆనందం లభిస్తాయని స్పష్టం చేశారు.

పాతతరం, కొత్తతరం జీవితం మొత్తం అనుభవించి ఉన్నామని ప్రస్తుత వయస్సులో ప్రశాంత మనసు ఆహ్లాదకరమైన వాతావరణంలో చర్చించుకోవాలని అనవసరమైన విషయాలకు వెళ్లకుండా సంతోషంగా జీవితం గడపాలని సూచించారు,

ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆధ్యాత్మిక భావంతో ముందుకు వెళ్లాలని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు,

శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులను, వృద్ధులను కంటికి రెప్పలా చూసుకోవడం కుటుంబ సభ్యుల ప్రాథమిక కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు, తన నిజ జీవితంలో జరిగిన సంఘటనలు గుర్తుకు చేసుకునీ భావోద్వేగానికి లోనై కంటా తడి పెట్టుకున్నారు, బిజి షెడ్యూల్ వలన పిల్లలతో ఆత్మీయంగా సమయం గడపడం లేదని ఇతరులకు అలాంటి పరిస్థితులు రాకుండా పిల్లలకు మానవత్వ విలువలు నేర్పించే బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు, జిల్లా కేంద్రంలో ప్రత్యేక నందనవనం లాగా స్థలం కేటాయించి ఒక్క భవనం నిర్మాణం, చేయడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ సమాజానికి విశేష సేవలందించిన పెద్దలను గౌరవించుకోవడం మన సంస్కృతిలో భాగమని తెలిపారు. వృద్ధాప్యంలో వారికి అవసరమైన ఆరోగ్య సేవలు, ప్రభుత్వ పింఛన్లు, సంక్షేమ పథకాలను పారదర్శకంగా, ప్రాధాన్యత క్రమంలో అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సీనియర్ సిటిజన్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సైబర్ మోసాలు గురికావద్దని, ఫేక్ కాల్స్, డిజిటల్ అరెస్ట్ లు అని వచ్చే బెదిరింపు కాల్స్ కు భయపడవద్దన్నారు.

ఈ సందర్భంగా వయో వృద్ధుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, గౌరవప్రదమైన జీవనం మరియు సమాజంలో వారి క్రియాశీలక భాగస్వామ్యం గురించి చర్చించారు. వయో వృద్ధులు కుటుంబానికి, సమాజానికి అందించిన సేవలను గుర్తించి, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం మరియు సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని వక్తలు వివరించారు. కార్యక్రమంలో వృద్ధులతో ప్రజాప్రతినిధులు, అధికారులు, సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రతినిధులు మమేకమై, వారి సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూధన రాజు, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది రాజు, హరీష్, బిక్షపతి, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తయ్య, జనరల్ సెక్రటరీ రామారావు, రామిరెడ్డి, ఉపేందర్, రవీందర్ గుప్తా, మరియు అధిక సంఖ్య లో వయో వృద్ధులు, తదితరులు హాజరయ్యారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు బీఎల్ఓలే ఇంటింటికీ వెళ్లి నోటీసులు, పత్రాల సేకరణ చేపట్టాలి : సీఈఓ సుదర్శన్ రెడ్డి





మహబూబాబాద్ జిల్లా (వార్తా లోకం ప్రతినిధిఅక్టోబర్ 1)

ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భాగంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రక్రియను పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులు, పత్రాల స్వీకరణ, విచారణలు, ఫారం-6, 7, 8 తదితర అంశాలపై సమీక్షించారు.

ఐడీఓసీ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను కార్యాలయాలకు పిలిపించి నోటీసులు ఇవ్వడం లేదా పత్రాలు స్వీకరించడం చేయరాదని సీఈఓ స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు అవసరమైన పత్రాలను స్వీకరించాలని సూచించారు.

అత్యవసరంగా చేపట్టాల్సిన విచారణలను సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని తెలిపారు.

ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఈఓ ఆదేశించారు. అలాగే ఫారం-6, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహిస్తూ, ఓటర్లకు అవసరమైన సమాచారం సులభంగా అందేలా చూడాలని తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు అంశంపై కూడా సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టమైన సూచనలు చేశారు. ఓటర్ల అర్హత పరిశీలనలో 31-10-2026ను కట్‌ఆఫ్ తేదీగా పరిగణించాలని ఆదేశించారు.

అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో అందిన సూచనల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నోటీసులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, ప్రతి దశను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు రాజేశ్వరి, గణేష్, ట్రైనీ కలెక్టర్ నితీష్, సూపర్డెంట్ శ్రీనివాస్, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బృందావనానికి ప్రత్యేక పూజలు చేసిన హరిహరపుర పీఠాధిపతి



అన్నమయ్య జిల్లా వార్తాలోకం అక్టోబర్ 1





పుంగనూరు పట్టణంలోని శ్రీ స్వయం ప్రకాశ రామానంద సరస్వతి మహాస్వామివారి ఆరాధన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటకలోని హరిహరపుర శ్రీమఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామివారు గురువారం పుంగనూరు పట్టణానికి విచ్చేశారు. శ్రీ రామానంద స్వామివారి బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామివారు మాట్లాడుతూ సనాతన ధర్మంలో గురువుల ఆరాధనకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. సుమారు 90 ఏళ్ల క్రితం పరమగురువులు తపస్సు చేసి జీవసమాధి పొందారని స్వామివారు తెలిపారు. అప్పటి నుంచి ఈ పుణ్యక్షేత్రంలో ఏటా గురువుల ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువుల అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారు అనుగ్రహించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు మురళి, రమణ రావు , రామ్మూర్తి, రాజేష్, మహేష్, పవన్, అశ్వత్థ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# నాలుగోసారి కరీంనగర్ హాఫ్ మారథాన్ పూర్తి చేసిన ఎస్ ఆర్ ఆర్ కళాశాల అధ్యాపకుడు డా. అందె బుంగ తిరుపతికి ఘన సన్మానం






జగిత్యాల్ వార్తాలోకం ప్రతినిధి గట్టు లక్ష్మి నరసయ్య అక్టోబర్01(రాయికల్ )

కరీంనగర్ క్రీడలు, ఆరోగ్యం, శారీరక దృఢత్వం పట్ల అవగాహన కల్పిస్తూ, అధ్యాపక వృత్తితో పాటు పరుగును తన జీవనశైలిలో భాగంగా చేసుకున్న ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అటానమస్), కరీంనగర్ వృక్షశాస్త్ర విభాగం లెక్చరర్ డా. అందె బుంగ తిరుపతి కరీంనగర్ హాఫ్ మారథాన్‌ను నాలుగోసారి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణతో పాటు వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని డా. అందె బుంగ తిరుపతిని ఘనంగా సన్మానించి అభినందించారు.

గత ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్లో డా. అందె బుంగ తిరుపతి ఉత్సాహంగా పాల్గొని నిర్దేశిత దూరాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఇప్పటికే పలు హాఫ్ మారథాన్‌లు మరియు ఇతర పరుగు కార్యక్రమాల్లో పాల్గొంటూ ఫిట్‌నెస్‌ను కొనసాగిస్తున్న ఆయనకు ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ డా. అందె బుంగ తిరుపతిని అభినందిస్తూ, అధ్యాపకులు తమ వృత్తిపరమైన బాధ్యతలతో పాటు ఆరోగ్యం, ఫిట్‌నెస్ మరియు క్రీడా కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో కూడా ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు.

వృక్షశాస్త్ర విభాగం హాడ్ & కో ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డా. అందె బుంగ తిరుపతిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో సాధన చేస్తే విజయాన్ని సాధించవచ్చని, డా. అందె బుంగ తిరుపతి హాఫ్ మారథాన్‌లో సాధించిన విజయం అధ్యాపకులు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డా. రౌతు రాధాకృష్ణ, డా. పడాల తిరుపతి, డా. ఎం.డి. థయర్ హుస్సేన్, శ్రీమతి కె. కళా జ్యోతి, శ్రీమతి ఎ. స్వరూప రాణి, ఎం.డి. తాజుద్దీన్ తదితరులు పాల్గొని డా. అందె బుంగ తిరుపతికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విభాగ విద్యార్థులు కూడా పాల్గొని తమ అధ్యాపకుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

అధ్యాపకులు మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, రోజువారీ జీవితంలో నడక, పరుగు మరియు ఇతర శారీరక వ్యాయామాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు విద్యతో పాటు శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ మరియు పట్టుదలను పెంపొందించుకోవాలని తెలిపారు.

డా. అందె బుంగ తిరుపతి మాట్లాడుతూ, కరీంనగర్ హాఫ్ మారథాన్‌ను నాలుగోసారి విజయవంతంగా పూర్తి చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తనను నిరంతరం ప్రోత్సహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, హాడ్ & కో ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్, సహచర అధ్యాపకులు మరియు విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడీ ఉత్సవాల్లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం





అక్టోబర్ 1 (వార్తాలోకం న్యూస్) ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రతినిధి శంకర్

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సిబ్బంది సూచించారు. అర్ధవీడు గ్రామంలోని 142, 143, 146, 179, 161 అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం అంగన్వాడీ ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీల్లో అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తహీనతను నియంత్రించడంతో పాటు తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు.ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు బాలామృతం, పాలు తదితర పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. వీటిని సక్రమంగా తీసుకోవడం వల్ల పిల్లలు వయస్సుకు తగిన బరువు, ఎత్తుతో ఆరోగ్యంగా ఎదుగుతారని పేర్కొన్నారు.మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య, వర్క్‌బుక్స్ ద్వారా అభ్యాసం అందిస్తున్నట్లు తెలిపారు. ఆటలతో కూడిన విద్య ద్వారా చిన్నారుల్లో మానసిక, శారీరక, సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెంది సమగ్ర వికాసం సాధ్యమవుతుందని వివరించారు.

కార్యక్రమంలో తల్లులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగను కలిసిన డా. షేక్ మహబూబ్ వలి

అక్టోబర్ 1 వార్తాలోకం న్యూస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రతినిధి శంకర్



ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. మంద కృష్ణ మాదిగ ని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మర్యాదపూర్వకంగా కలిశారు.కౌశిక్ మరియు మౌలాభి మృతికి కారణమైన విద్యా సంస్థ యాజమాన్యంపై మరియు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశానికి డా. మంద కృష్ణ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం మత పెద్దలు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, బాధ్యులపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు సమన్వయంతో కృషి చేయాలిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్

మహబూబాబాద్, అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

మహబూబాబాద్ జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యాధికారులు, కుష్టు వ్యాధి నోడల్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ సూచించారు.

గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, కుష్టు వ్యాధి నోడల్ అధికారులతో ఆయన అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ కుష్టు వ్యాధి బృందం అక్టోబర్ 5వ తేదీన మహబూబాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర కుష్టు వ్యాధి వైద్యాధికారి డాక్టర్ సుష్మ మరియు వారి బృందం సమావేశంలో పాల్గొని, కుష్టు వ్యాధి నివారణ



కార్యక్రమానికి సంబంధించిన నివేదికలు, రికార్డుల నిర్వహణ, వాటి సమర్పణపై వైద్యాధికారులకు మరియు నోడల్ అధికారులకు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం గుర్తించిన 64 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు మల్టీ డ్రగ్ థెరపీ మందులను సకాలంలో అందించాలని ఆదేశించారు.

కొత్తగా కుష్టు వ్యాధి కేసు నమోదైన ప్రాంతంలో సంబంధిత రోగి నివాసం ఉన్న పరిసర ప్రాంతంతో పాటు గ్రామంలోని అన్ని ఇళ్లలో సర్వే నిర్వహించి, వ్యాధి లక్షణాలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి చికిత్స అందించాలని సూచించారు.

కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, వ్యాధి వ్యాప్తిని అరికట్టి మహబూబాబాద్ జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా నిలపడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్జున్, డిపిఎంవోలు శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, వాలియా, లార్దమ్మా తదితరులు పాల్గొన్నారు.

## మేదక్ అభివృద్ధికి కొత్త దిశ.. ప్రజల కలలను సాకారం చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

- అభివృద్ధి కాగితాలపై కాదు.. ప్రతి రోడ్డులో, ప్రతి కూడలిలో కనిపించాలి: ఎమ్మెల్యే రోహిత్ రావు
- మేదక్‌కు కొత్త రూపం.. ఆధునిక మౌలిక వసతులతో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం.. మేదక్ అభివృద్ధి ప్రయాణం ఆగదు: డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు





మెదక్ అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

మేదక్: మేదక్ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా పనులు ముందుకు తీసుకెళ్తామని మేదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.

మేదక్ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

"మేదక్ ప్రజలు అభివృద్ధి అంటే ఏమిటో కళ్లారా చూడాలి. అభివృద్ధి కాగితాలపై ఉండకూడదు.. అది రోడ్లపై కనిపించాలి, డ్రైనేజీ వ్యవస్థలో కనిపించాలి, ప్రధాన కూడళ్ల రూపంలో కనిపించాలి, ప్రజలకు అందుతున్న మౌలిక వసతుల్లో కనిపించాలి. అదే మా లక్ష్యం" అని రోహిత్ రావు అన్నారు.

మేదక్ పట్టణానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణతో పాటు ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మేజర్ ధ్యాన్‌చంద్ వంటి మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందించేలా ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు.

"విగ్రహాలు ఏర్పాటు చేయడం మాత్రమే మా ఉద్దేశం కాదు. ఆయా మహనీయుల ఆలోచనలు, సేవలు, త్యాగాలు, స్ఫూర్తి ప్రజలకు మరియు భావితరాలకు గుర్తుండేలా ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నదే మా ఆలోచన" అని ఎమ్మెల్యే తెలిపారు.

మేదక్ పట్టణంతో పాటు రామాయంపేట ప్రాంత అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, పట్టణాల్లో రహదారులు, డ్రైనేజీ, జంక్షన్లు, సుందరీకరణ, ఇతర మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

"ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మా బాధ్యత. ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం. ఒక్కో సమస్యకు పరిష్కారం చూపుతూ, ఒక్కో ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతాం" అని రోహిత్ రావు స్పష్టం చేశారు.

మేదక్‌ను కేవలం ఒక సాధారణ పట్టణంగా కాకుండా అందమైన, ఆధునిక, సౌకర్యవంతమైన మోడల్ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

"మేదక్‌కు కొత్త రూపం తీసుకురావాలి. పట్టణంలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ అభివృద్ధి స్పష్టంగా కనిపించేలా చేయాలి. ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మార్పు ఇప్పుడు ఒక్కొక్కటిగా ఆచరణలోకి వస్తోంది. ఈ అభివృద్ధి ప్రయాణం ఇక్కడితో ఆగదు.. మేదక్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే వరకు కొనసాగుతుంది" అని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, తో పాటు మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ డి. నరేష్ గౌడ్, మున్సిపల్ అధికారులు,వార్డు కౌన్సిలర్స్,కో ఆప్షన్ సభ్యులు,పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు,టౌన్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, మైనారిటీ టౌన్ అధ్యక్షుడు మహ్మద్ ఫాజిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు





మెదక్ అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. రెండవ విడతలో ఇంకా మిగిలి ఉన్న అర్హత గల ఇందిరమ్మ గృహ నిర్మాణాలలో సరైన లబ్ధిదారులను గుర్తించి, లబ్ధిదారుల దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలన్నారు.

మొదటి విడతలో మంజూరై నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసి లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా సంబంధిత ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు

ప్రతి నియోజవర్గానికి 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో గుడిసెలు, రేకుల ఇండ్లు, మట్టితో ఉన్న వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చూడాలన్నారు.

రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపులో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు గృహరహిత కుటుంబాలు అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు.

రెండో విడతలో ఇంకా మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా వివరాలను అందించాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. . నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పథకం అమలులో పారదర్శకత వేగం సమర్థతకు ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలాల వారీగా అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా పూర్తి చేయాలన్నారు.

గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు గృహరహిత కుటుంబాలు అత్యంత వెనుకబడిన వర్గాలకు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, తాహసిల్దార్లు, హౌసింగ్ ఏ ఈ, డి ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న కమిషనర్ ఈ.వి. రమణ బాబు

అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్) ఉమ్మడి ప్రకాశం జిల్లా

పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, మెరుగైన పారిశుధ్య విధానాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గిద్దలూరు పురపాలక సంఘానికి ప్రతిష్ఠాత్మక "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ మున్సిపాలిటీలు" అవార్డు లభించింది. ఈ అవార్డును గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఈ.వి. రమణ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకోనున్నారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో అక్టోబర్ 2, 2026న నిర్వహించనున్న కార్యక్రమంలో ఈ పురస్కార ప్రదానం జరగనుంది.

పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల నియంత్రణ వంటి అంశాల్లో గిద్దలూరు మున్సిపాలిటీ చేపట్టిన చర్యలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కడం పట్ల పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఈ.వి. రమణ బాబు నాయకత్వంలో సిబ్బంది చేసిన కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచిందని పలువురు అభినందనలు తెలిపారు.



## మృతుని కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి 5,000/- వేల ఆర్థిక సహాయం అందజేత

బీఆర్ ఎస్ నాయకులు 5వేలు అందజేత

వెల్దండ అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన శెట్టిపల్లి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మృతుడు వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోలి శ్రీనివాస్ రెడ్డీ గారు సమకూర్చిన 5,000/-వేల రూపాయలు,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ 2 వేల రూపాయలు, మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య 2 వేల రూపాయలు బీఆర్ఎస్ నాయకులు తాజుద్దీన్ 1 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాధ కిషన్, గుత్తి



జంగయ్య, గోకమల్ల రాజు, వార్డు సభ్యులు రమేష్ ముదిరాజ్,రామార్జున్, గ్రామస్థులు వెంకటేష్,కృష్ణయ్య, యాదయ్య, తది తరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం: ఉప్పల వెంకటేష్

అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్) కల్వకుర్తి :



కల్వకుర్తి మండలం బెక్కర గ్రామానికి చెందిన దార ఎల్లమ్మ అనారోగ్యంతో గురువారంనాడు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంరెడ్డి శేఖర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ దార వెంకటయ్య,గోరటి ఉషన్న,ప్రభాకర్ రెడ్డి,నాగమ్మ,నిరంజన్,చిన్న మల్లేష్,యువకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు



మణుగూరు: అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు, వెంకటాపురం, ఎలకలగూడెం ప్రభుత్వ పాఠశాలల్లో మణుగూరు ఆర్బీఎస్కే బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్ సాయి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. సంజీవరావు, అసిస్టెంట్ ప్రశాంత్, ఏఎన్ఎంలు శ్రావణి, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనసన్మానం





అన్నమయ్య జిల్లా అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నరసాపురం ఎం జి పి వినోద్, ఆర్. కమతంపల్లె పాలకోట తిమ్మప్ప ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల కూటమి నాయకులు మాట్లాడుతూ విజయ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రామసముద్రం మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా తయారైందని, ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బాలు స్వామి,చిన్నుస్వామి, రాజేష్ స్వామి, కృష్ణంరాజు, శివశంకర్, బద్రీనాథ్, పాలాబత్తుని రవిచంద్ర, బందెల శివన్న, లోక్ నాథ్ రాజు, నరసాపురం వినోద్,మహబూబ్ బాషా, పాలకోట తిమ్మప్ప, బాలాజీ, బిజెపి కృష్ణమూర్తి, నాగరాజు,రామచంద్ర, శీన,చాంద్ భాషా, నారాయణరెడ్డి,పాల్గొన్నారు.

## రగ్బీ పోటీల్లో అర్ధవీడు గురుకుల విద్యార్థుల ప్రతిభ రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపిక







అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్) ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రతినిధి శంకర్

ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) రగ్బీ పోటీల్లో అర్ధవీడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సెప్టెంబరు 30న జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. అండర్14 విభాగంలో ఆర్. నాగబాబు, వై. ప్రవీణ్, అండర్17 విభాగంలో పి. వరుణ్ తేజ్, అండర్19 విభాగంలో వి. దిలీప్ రాజ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి, పీఈటీలు ఆర్. రమణయ్య, కె. వెంకటేశ్వర్లుతో పాటు ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మృతుడి కుటుంబానికి పదో తరగతి స్నేహితుల ఆర్థిక సహాయం

## ముగ్గురు పిల్లలకు పదో తరగతి వరకు ఉచిత విద్య అందిస్తామని హామీ



అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

1.10.26గత 15 రోజుల క్రితం వాగులో పడి నీటిలో మునిగి మృతి చెందిన తమ స్నేహితుడు పెగడబండ రాము కుటుంబానికి పదో తరగతి స్నేహితుల బృందం అండగా నిలిచింది. రాము కుటుంబానికి రూ.22 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.
ఈ సందర్భంగా రాము కుటుంబాన్ని పరామర్శించిన పదో తరగతి స్నేహితులందరూ కలిసి రూ.22 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా రాముకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలిపి ముగ్గురు పిల్లలకు ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు ఆరాధ్య హైస్కూల్‌లో ఉచితంగా విద్యాబోధన అందిస్తామని వారి మిత్రుడు సగరం మధుసూదన్ హామీ ఇచ్చారు.
కష్టకాలంలో రాము కుటుంబానికి అండగా నిలవడమే కాకుండా, పిల్లల చదువుకు భరోసా కల్పించడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా రాము కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని స్నేహితుల బృందం హామీ ఇచ్చింది.
ఈ సహాయ కార్యక్రమానికి సహకరించిన స్నేహితులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి మిత్రుల సేవాభావం పలువురి ప్రశంసలు అందుకుంది.

## రోస్టర్ సవరణ సాధన కోసం వాల్ పోస్టర్ విడుదల...

## రోస్టర్ సవరణ సాధనకై అక్టోబర్ 4న



అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాగనూర్ మండల కేంద్రంలో మాల సంఘాల నేతలు వాల్ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అనంతరం రోస్టర్ విధానం ద్వారా ఆయా సామాజిక వర్గాలకు రిజర్వేషన్ ఫలాలను అందిస్తామని ప్రభుత్వం ప్రజలను నమ్మించి అశాస్త్రీయ పద్ధతిలో రోస్టర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రోస్టర్ విధానాలు అమలు చేయడంలో ప్రభుత్వం దగ్గర విధివిధానాలు రూపకల్పన లేకపోవడంతో ఇష్టానుసారంగా రిజర్వేషన్లను రోస్టర్ విభాగం పేరుతో గ్రూప్ త్రీ లో ఉన్న మాల,మాల 28 ఉప కులాలకు చెందిన విద్యార్థి,నిరుద్యోగులజీవితాలతోచెలగాటమాడుతుంద ని అన్నారు. రిజర్వేషన్ అమలు తర్వాత వచ్చిన ఏ నోటిఫికేషన్లలో కూడా గ్రూప్ త్రీ సామాజిక వర్గాలకు ఒక పోస్ట్ కూడా కేటాయించకపోవడం ఎంతవరకు న్యాయమని మండిపడ్డారు. ముఖ్యంగా 15% రిజర్వేషన్ అనే పద్ధతిని ప్రభుత్వాలు కొనసాగించడం లేదన్నారు. ఓపెన్ క్యాటగిరి పేరుతో ఎన్ని పోస్టులు ఉన్నా కూడా అందులో సగం పోస్టులు ఓపెన్ క్యాటగిరి పేరుతో పక్కకు పెట్టి రిజర్వేషన్ కేటగిరీలకు సంబంధించిన వారికి జీరో పర్సెంట్ రిజర్వేషన్ అమలు చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. రోస్టర్ సవరణ చేసి మాలలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు నారాయణ,ఎస్. ఆంజనేయులు, బాల్ దాస్ వేణు, సగరం మారెప్ప, రాఘవేంద్ర, మహేష్, రాజు, శ్రీను,బ్యాగరి నరసింహులు,కథలప్ప, మధు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

## చేసిన గండ్రాయి ప్రాథమిక పాఠశాల

అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్) జగ్గయ్యపేట నియోజకవర్గం

మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల గండ్రాయి మెయిన్ నందు జాతిపిత మహాత్మాగాంధీ జయంతి(02/10/2026)నిఘనంగానిర్వహించట మైనది. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటమైనది.
**ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ**
1869 అక్టోబరు 2వ తారీఖున కరమ్ చంద్ గాంధీ ,పుతిలిబాయి దంపతులకు గుజరాత్ రాష్ట్రంలో పోరుబందర్ లో గాంధీ జన్మించారని, పూర్తిపేరు మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ అని ,లండన్ లో న్యాయవాద విద్యను అభ్యసించారని, దక్షణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడారని మహాత్మాగాంధీ భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారని., అహింసా మార్గంలో సత్యాగ్రహం అనేశాంతియుతఉద్యమాన్ని ప్రారంభించారని, సహాయనిరాకరణ విదేశీ వస్తు బహిష్కరణ,



ఉప్పుసత్యగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలు నిర్వహించారని భారత దేశం గర్వించదగ్గ స్వాతంత్ర్య సమరయోధులలో గాంధీ ప్రముఖులు అని భారతీయులందరు ఈయనను బాపూజీ అని పిలుస్తారని వివరించారు. ఉపాధ్యాయులు సుబ్బారావు, విజయలక్ష్మి దేవదానం, పద్మావతమ్మ ,ముక్తేశ్వరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీలో ఫ్రీ ఇసుక... కుక్కునూరులో మాత్రం భారీ డంపులు ఏంటి ఈ మతలబు



అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్) కుకునూరు అక్టోబర్ 1:

రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఫ్రీ ఇసుక పాలసీ అమలు చేస్తుంటే, కుక్కునూరు మండలం గణపవరం,ఇబ్రహీం పేట పరిధిలో మాత్రం వేల టన్నుల ఇసుకను కొండల్లా డంప్ చేసి ఉంచిన దృశ్యాలు కలకలం రేపుతున్నాయి.ఫ్రీ ఇసుక ఉండగా ఇంత భారీ నిల్వల వెనుక మతలబు ఏంటి అనేది ఇప్పుడు చర్చనీయాంశం.స్థానికుల ఆరోపణ ప్రకారం,ఇది కృత్రిమ కొరత సృష్టించే ఎత్తుగడ.రీచ్ లలో అనుమతికి మించి లోతుగా తవ్వి,అదనపు ఇసుకను ఇలా ప్రైవేటు స్థలాల్లో డంప్ చేసి,తర్వాత అధిక ధరకు అమ్ముకోవడమే మతలబని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ డంప్ కు మైనింగ్ శాఖ అనుమతి ఉందా? పర్యావరణ అనుమతి ఉందా? పంచాయతీ తీర్మానం ఉందా? 2026 జనవరి నుంచి ఇక్కడ ఎంత ఇసుక తరలించారు?ఫీజు కట్టారా? లెక్కలు తేలాల్సి ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ఫ్రీ ఇసుక అని చెబుతుంటే,క్షేత్రస్థాయిలో మాత్రం ఇలా డంపులు పేర్చి సొమ్ము చేసుకుంటున్నారని, అధికారులు వెంటనే దాడి చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రధానిని దూషించిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

## గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

గోకవరం అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ పైన ఆయన తల్లి పైన అనుచితమైన భాషతో అసభ్య పదజాలంతో దారుణమైన తీవ్రమైన అభ్యంతరకరమైన పదజాలంతో విమర్శలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన దుర్మార్గుడిని వెంటనే అరెస్టు చేయాలని గోకవరం మండల బిజెపి నాయకులు గురువారం గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం వాక్ స్వతంత్రం ఇచ్చింది కదా అని దేశంలో అత్యున్నత పదవిలో ఉన్నటువంటి ప్రధానమంత్రిని నోటికి వచ్చినట్లు దూషించి దుర్భాషలు మాట్లాడిన దుర్మార్గుడిని వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ,ఇటువంటి విషపురుగులు సమాజానికి ప్రమాదం అని వాడిని వెంటనే గుర్తించి వాడు ఎక్కడ ఉన్నాడో ఎప్పుడు పోస్ట్ చేశాడో అన్నీ కూడా సమగ్రంగా విచారించి వాడిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని వాడిని కఠినంగా శిక్షించాలని పోలీసు వ్యవస్థ వేగంగా స్పందించి ఆ పోస్ట్ చేసిన వాడి ఆచూకీ కనిపెట్టి వాడిని అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు
ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాప న్న దొర, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మండిగ వెంకన్న దొర, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు తొట్టా మల్లేశ్వర రావు, బిజెపి యువ నాయకుడు కర్రి సూర్య మణికంఠ, బిజెపి సీనియర్




నాయకుడు ఉంగరాల ఆది విష్ణు, యువ నాయకుడు కొప్పూరి హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంలో డ్రోన్ తో పిచికారీ - రైతులకు క్షేత్ర ప్రదర్శన





గోకవరం అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

వరి పొలంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై డ్రోన్‌ద్వారాపిచికారీక్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.
ఈ సందర్భంగా మండల ప్రకృతి వ్యవసాయం ఇంచార్జ్ లగుడు దేవి రైతులకు ప్రకృతి ద్రావణాల తయారీ, వాడకంపై వివరించారు.రైతులు తక్కువ ఖర్చుతో పొలంలోనే తయారు చేసుకోగలిగే దశపర్ణి కషాయం,బయో కల్చర్, పంచగవ్య,కోడిగుడ్డు - నిమ్మరసం ద్రావణం,
మీనామృతం వంటి ప్రకృతి ద్రావణాలను ఈరోజు డ్రోన్ ద్వారా రంపయ్య రొంపల గ్రామానికి చెందిన చెక్కిరెడ్డి రామచంద్రరావు మరియు వీరబాబుల సంబంధించి పది ఎకరాల వరి పంటపై పిచికారీ చేసి చూపించారు. వీటితో పాటు రసాయనాలకు ప్రత్యామ్నాయంగా ఈ ద్రావణాలు ఎలా పనిచేస్తాయో రైతులకు క్షుణ్ణంగా వివరించారు.డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం వల్ల 10 నిమిషాల్లో ఎకరం పొలం పూర్తవుతుందని, కూలీల కొరత తీరుతుందని, మందు పంటపై సమానంగా పడి తెగుళ్లు, చీడపీడల నివారణ బాగా జరుగుతుందని లగుడు దేవి తెలిపారు. రసాయనాలు వాడటం వల్ల భూమి చౌడు బారిపోతుందని, ప్రకృతి వ్యవసాయం తో భూసారం పెరిగి, అధిక దిగుబడి వస్తుందని సూచించారు. సేంద్రియ ప్రకృతి వ్యవసాయం వల్ల సకల జీవరాశి ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి ఒక్కరు ప్రకృతి సేద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వ్యవసాయం చేస్తే ఆరోగ్యానికి ఆరోగ్యం లాభానికి లాభం రావడమే కాకుండా భూమి కూడా సారవంతంగా ఉండి సకాలంలో వర్షాలు పడుతూ సకల జీవకోటికి రక్షణగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయ గోకవరం మండల ఇన్చార్జి లగుడు దేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో రంప ఎర్రం పాలెం ఐ సి ఆర్ పి లు మాధవి,, దొరబాబు,, నళిని,,రైతులు చిక్కిరెడ్డి వీరబాబు,, చిక్కిరెడ్డి రామచంద్రరావు లతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.
వరిపంటలో డ్రోన్ ద్వారా ప్రకృతి మందుల పిచికారీ చేయిస్తున్నారు ప్రకృతి వ్యవసాయ గోకవరం మండల ఇంచార్జ్ లగుడు దేవి.
ప్రకృతి వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనలో రైతులకు సూచిస్తూ దశపర్ణి కషాయం,బయో కల్చర్, పంచగవ్య, కోడిగుడ్డు నిమ్మరసం,మీనామృతం వంటి కషాయాలు వాడడం జరిగిందని గ్రామంలోని చిక్కిరెడ్డి రామచంద్రరావు వీరబాబులు 10 ఎకరాల పొలంలో డ్రోన్ ద్వారా స్ప్రేయింగ్ చేయించారు. ఈ సందర్భంగా దేవి రైతులకు పలు సూచనలు చేస్తూ రసాయనాలు మానేసి, సేంద్రియ లతో వ్యవసాయం తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి తీయవచ్చని అంతేకాకుండా మానవుల జీవకోటికి మంచి ఆరోగ్యంతో పాటు భూమికి కూడా మంచి సారవంతం ఉంటుందని తద్వారా ప్రకృతిని రక్షించిన వారము అవుతామని పది నిమిషాల్లో ఒక ఎకరం పొలం పిచికారి చేయొచ్చని లగుడు దేవి వివరించారు. ఈ స్ప్రేయింగ్ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి లు మాధవి,, నళిని,, దొరబాబు పలువురు రైతులు ఉన్నారు.

## పీఎం సూర్య ఘర్‌తో సౌర విద్యుత్ సద్వినియోగం

**గృహ విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చు**
**సేవా సేతు కార్యక్రమంలో అవగాహన సదస్సు**

నిర్మల్ జిల్లా అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

గృహ వినియోగదారులు సౌర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకుని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవాలని విద్యుత్, బ్యాంకింగ్ శాఖల అధికారులు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పీఎం సూర్య ఘర్‌ముఫ్త్ బిజ్లీ యోజన' పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం నిర్మల్ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సేవా సేతు కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పథకం కింద గృహాలపై రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంత అవసరాలకు విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడంతో పాటు విద్యుత్ బిల్లుల భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు విధానం,



దరఖాస్తు ప్రక్రియ, బ్యాంకు రుణ సదుపాయాలపై వినియోగదారులకు వివరించారు.
పథకం ప్రయోజనాలు అర్హులైన ప్రతి గృహ వినియోగదారుడికి చేరేలా విద్యుత్, బ్యాంకింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై ఆసక్తి ఉన్నవారికి దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలపై పూర్తి సహకారం అందించాలని తెలిపారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులకు బ్యాంకులు సకాలంలో రుణ సదుపాయం



కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
సౌర విద్యుత్ వినియోగం వల్ల సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అధికారులు వివరించారు. ప్రజలు పథకంపై పూర్తి అవగాహన పెంచుకుని అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో టీజీఎస్‌పీడీసీఎల్ డివిజనల్ ఇంజినీర్ నాగరాజు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్, టౌన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాస్‌తో, విద్యుత్, బ్యాంకింగ్ శాఖల

## ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు నాగరాజుకు

## రూ.57 వేల ఆర్థిక సాయం- జగిత్యాల జర్నలిస్టులు



జగిత్యాల జిల్లా అక్టోబర్ 1 (ట్రైనెట్ న్యూస్)

జర్నలిస్టు కష్టాల్లో ఉంటే తామున్నామంటూ జగిత్యాల ప్రెస్ క్లబ్ టి యు డబ్లు జే (ఐ జె యు) అండగా నిలిచింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాగరాజును జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు గురువారం పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
చికిత్స పొందుతున్న నాగరాజుకు జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు అందజేసిన రూ.57,100 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు.. మెరుగైన వైద్యం కోసం తమవంత సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.
ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవడం, మనందరి బాధ్యతని అందులో భాగంగానే నాగరాజుకు ఆర్థిక సాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం జగిత్యాల ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.
ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ మాట్లాడుతూ తోటి జర్నలిస్టు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో జర్నలిస్టు లు అందరూ ఒక్కటిగా స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు. నాగరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ కందుకూరు శశిధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కదార్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యుడు ఎల్ల క్రాంతికుమార్ మహేష్ లు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం , అక్టోబర్,02, 2026
www.trinetnews.com

# ఏ రోగికీ చికిత్స ఆలస్యం అవకూడదు -ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:

రక్తం అందుబాటులో లేక ఏ రోగికీ చికిత్స ఆలస్యం అవకూడదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జాతీయ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, సనత్‌నగర్‌లో నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రమాదాల్లో గాయపడిన వారు, ప్రసవ సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనే తల్లులు, తలసేమియా చిన్నారులు, కేన్సర్ రోగులు, శస్త్రచికిత్స అవసరమైన వారికి రక్తం ఎంతో కీలకమని మంత్రి తెలిపారు. యువత, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఎన్జీవోలు, వివిధ సంస్థలు రెగ్యులర్‌గా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. స్వచ్ఛంద రక్త దానానికి యువత ముందుకొస్తే, అత్యవసర సమయంలో రక్తం కోసం కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండదని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను, బ్లడ్ డొనేషన్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు మంత్రి సూచించారు. మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించిన తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్ బృందాన్ని మంత్రి అభినందించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడే గొప్ప మానవతా కార్యక్రమమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**దసరాకు రెండు డీఏలు**
**2500 కోట్లు ప్రభుత్వం పై అదనపు భారం**
**క్యాబినెట్ ఆమోదం**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:

దసరా పండుగ సమీపిస్తున్న వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్లో ఉన్న డీఏల్లో రెండింటికి సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోదం తెలిపింది. డీఏల వల్ల రాష్ట్రప్రభుత్వంపై రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ .. మంత్రి వర్గ నిర్ణయాలను మీడియా సమావేశంలో వివరించారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ పరిధిలో భారీ పునర్వ్యవస్థీకరణ




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:

హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. పోలీస్ జోన్లు, డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల పరిధులను పునర్విభజిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మొత్తం 76 ప్రాంతాలకు సంబంధించి పరిధుల్లో మార్పులు చేసింది. పరిపాలనా సౌలభ్యం, పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు పోలీస్‌స్టేషన్ల పరిధులను ఇతర జోన్లు, డివిజన్లకు అధికారులు బదిలీ చేశారు. ముఖ్యంగా మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న పలు ప్రాంతాలను మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోకి తెచ్చారు.

శంషాబాద్ డివిజన్‌లోనూ పోలీస్‌స్టేషన్ల పరిధులను అధికారులు పునర్వ్యవస్థీకరించారు. ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పేరును శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌గా మార్చడంతో పాటు మహేశ్వరం, శంషాబాద్, సైబరాబాద్ పరిధుల్లోనూ మార్పులు చేశారు. శంషాబాద్ డివిజన్‌లోని ఆర్జీఐఏ పీఎస్, శంషాబాద్ పీఎస్‌లను పునర్వ్యవస్థీకరించారు. అలాగే రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ మార్పులు చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్, మీర్‌పేట్ ప్రాంతాల పోలీస్ పరిధుల్లో మార్పులు జరిగాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సనత్‌నగర్ ప్రాంతాల్లోనూ పరిధుల పునర్విభజన జరిగింది. ట్రాఫిక్ పోలీస్ పరిధిలోనూ జోన్లు, డివిజన్లను పునర్వ్యవస్థీకరించారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ పరిధిలోనూ కొత్తగా జోన్లు కేటాయించారు. జోనల్ సైబర్ సెల్ పరిధులనూ పునర్వ్యవస్థీకరించారు. ఈ మేరకు G.O.Ms.No.84 ద్వారా పునర్వ్యవస్థీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# ఈ-ఆటోల ద్వారానే 100% చెత్త సేకరణే లక్ష్యం.. కమిషనర్ మయూర్ అశోక్



గుంటూరు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:

ఈ-ఆటోల సమర్థవంతమైన వినియోగం ద్వారా నూరు శాతం చెత్త సేకరణ పక్కాగా జరిగేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో ఈ-ఆటోల సద్వినియోగం, నగరంలో నూరు శాతం చెత్త సేకరణ విధానాలపై ప్రజారోగ్య అధికారులు, ఈ-ఆటోల ఏజన్సీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని ప్రతి ఇల్లు, కమర్షియల్ సంస్థలు మరియు వ్యాపార సముదాయాల నుండి వ్యర్థాల సేకరణ నూరు శాతం జరగాల్సిందేనని స్పష్టం చేశారు. నగరంలో ఏ ఒక్కటి మినహాయింపు లేకుండా చెత్త సేకరణ ప్రక్రియ సాగాలని, అందుకు అనుగుణంగా ప్రతి ఆటోకు స్పష్టమైన రూట్ మ్యాప్‌లను తక్షణమే తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలో నూతనంగా చేపడుతున్న గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్న నేపథ్యంలో, తాత్కాలికంగా ఈ-ఆటోలకు దూరం తగ్గించి, ఎక్కువ ట్రిప్ లు కలిసేలా సేకరించిన చెత్తను హెవీ లోడర్లకు షిఫ్ట్ చేయడానికి తగిన స్థలాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు. దీంతో పాటు, సేకరించిన చెత్త బరువును ఖచ్చితంగా నమోదు చేసేందుకు గాను ఏటుకూరు గార్బేజ్ పాయింట్ వద్ద అదనంగా మరో వే-బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేయాలని డిఈఈని ఆదేశించారు. చెత్త సేకరణ విధానంలో ఎలాంటి లోపాలు లేకుండా, నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్ బాబు, డిఈఈ సతీష్ కుమార్, ఏఈ ప్రసాద్, ఎస్ఎస్ లు సోమ శేఖర్, ఐజాక్, సాంబయ్య, వెంకటప్పయ్య, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, ఇన్స్పెక్టర్ బుల్లయ్య పాల్గొన్నారు.

# సివిల్ రైట్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం





తిరుపతి. ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 01:

ఈరోజు దాంపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ శ్రీ చేగొండ కొమురయ్య గారి అధ్యక్షతన సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరుల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రతి ఒక్కరూ సమానత్వంతో మరియు గౌరవంతో జీవించే హక్కు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, ఇతరుల హక్కులను కూడా గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రజిత హెడ్కానిస్టేబుల్ మాచర్ల, సెక్రటరీ శ్రీనివాస్, జీపీ ఓ , వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

సివిల్ రైట్స్‌పై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని సర్పంచ్ చేగొండ కొమురయ్య తెలిపారు.

# ఎక్సైజ్ కమీషనరుకు వంత పాడటం ఆపండి అవినీతిని నిలదీయడానికి పదవే అవసరం లేదు.

**ఏసీబీకి పట్టుబడి.. మీరే డిపార్ట్ మెంట్ పరువు తీశారు**
**బదిలీలు సక్రమంగా జరిగితే 100 మందికి పైగా మ్యూచువల్ ఎందుకు పెట్టుకున్నరు..?**
**ఉద్యోగులకు బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రిదే**
**డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 01 :

ఎక్సైజ్ శాఖ కమీషనరుకు వంత పాడటం ఆపాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఘాటుగా హెచ్చరించారు. గురువారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఎక్సైజ్ శాఖలో ఎస్సై, సీఐల బదిలీల వ్యవహారంలో జరిగిన అవినీతి అక్రమాలను బీసీ పొలిటికల్ జేఏసీ నిలదీయటమే కాకుండా ఎక్సైజ్ కమిషనర్ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని విజిలెన్స్ మరియు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు. దీంతో తన వందిమాగదులతో కౌంటర్ ఇప్పిస్తూ కమిషనర్ తన కుచ్చితబుద్ధిని ప్రదర్శించాడని మండిపడ్డారు. అవినీతిని నిలదీయడానికి పదవులే ఉండాల్సిన అవసరం లేదనే విషయాన్ని గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర నాయకులకు తెలియకపోవడం సిగ్గుచేటని, బార్ అండ్ రెస్టారెంట్ యూనియన్ నాయకులు కూడా తెలుసుకోవాలని హితవుపలికారు. తమ శాఖకు సంబంధించిన వ్యవహారాలపై బయట వ్యక్తులు ఎలా మాట్లాడుతున్నారని అవగాహన లేని నాయకుల్లా మాట్లాడడం మీకు తగదని పేర్కొన్నారు. తప్పులు, అవినీతిని నిలదీయడానికి ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి హక్కు ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏసీబీకి పట్టుబడి డిపార్ట్ మెంట్ పరువు మీరే తీశారని, ఎక్సైజ్ శాఖలో జరిగిన బదిలీల అవకతవకలపై ప్రశ్నిస్తే మీకెందుకు అంత ఉలికిపాటు అని, తాను చేసిన ఆరోపణలలో ఏదైనా తప్పు ఉంటే చర్చించడానికి రావాలని సవాల్ విసిరారు. కమీషనరును కాపాడే ప్రయత్నంలో గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు, బార్ అండ్ రెస్టారెంట్ యూనియన్ నాయకులు ఎక్సైజ్ శాఖను గుత్తకు తీసుకున్నట్లుగా వ్యవహరించడం సబబు కాదన్నారు. ఏసీబీకి పట్టుబడ్డ వ్యక్తికి ఫోకల్ పోస్ట్ ఎలా ఇస్తారో వివరించాలని నిలదీశారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తులు అక్రమ స్వైజ్ చూపించి ఇక్కడే కొనసాగడం ఎంతవరకు సమంజసమని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వారితో అంటకాగిన మీరు అప్పుడు ఎందుకు 143 జీవోను ఇంప్లిమెంటేషన్ చేయలేదని గుర్తు చేశారు.

ఉద్యోగులకు నెలనెలా జీతాలు, ప్రమోషన్లు, బదిలీలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని అన్నారు. టీడీఎస్ క్లెయిమ్ కోసం కమీషనర్ ప్రతి షాపు నుంచి రూ.35 వేలు వసూలు చేస్తున్న విషయం బయట పెడతాం అన్నందుకే ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆన్లైన్ చేశాడని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4 వేలు బార్స్ మరియు వైన్ షాపులు అంటే సుమారు రూ. 14 కోట్ల అవినీతిని ఆపగలిగామని వివరించారు. బదిలీలు సక్రమంగా జరిగితే మరి దాదాపు 100 మందికి పైగా సీఐ, ఎస్ఐలు మ్యూచువల్ కు ఎందుకు దరఖాస్తు చేసుకున్నారని ప్రశ్నించారు.

భద్రాచలం గంజాయి ఫోర్జరీ కేసులో న్యాయస్థానాన్ని సైతం తప్పుదోవ పట్టించిన వారికి గెజిటెడ్ అధికారుల సంఘం నాయకుడు మద్దతుగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఎక్సైజ్ శాఖలో జరిగిన అక్రమ బదిలీలపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో జెఎసి నాయకులు వివి గౌడ్, కృష్ణప్రసాద్, శ్రీధర్, సిద్ధార్థ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు

# పీఆర్సీ చైర్మన్ నియామకంపై ఏపీ ఎన్జీజీవో సంఘం హర్షం ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్



విజయవాడ, ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 01 :

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన 12వ వేతన సవరణ సంఘం చైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్‌ను ప్రభుత్వం నియమించడం పట్ల ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి వి రమణ హర్షం వ్యక్తం చేశారు. దినేష్ కుమార్ నియామకంతో వేతన సవరణ ప్రక్రియ ముందుకు సాగేందుకు మార్గం సుగమమైందని ఆయన గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో 12వ వేతన సవరణ సంఘం చైర్మన్‌గా నియమితులైన డా. మన్మోహన్ సింగ్ రాజీనామా అనంతరం ఖాళీగా ఉన్న చైర్మన్ పదవిని ప్రభుత్వం భర్తీ చేయడం ఉద్యోగులకు సంబంధించిన వేతన సవరణ ప్రక్రియకు ప్రాధాన్యతనిచ్చినట్లు భావిస్తున్నామని విద్యాసాగర్ తెలిపారు. సెప్టెంబర్ 5న ముఖ్యమంత్రి ఇచ్చిన అన్ని హామీలకు 25 రోజుల్లోనే ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని, ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏపీ ఎన్జీవో సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉద్యోగుల వేతన సవరణ, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎన్జీజీవో సంఘం, ఏపీ జేఏసీ నిరంతరం ప్రభుత్వంతో చర్చిస్తూ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కృషిచేశాయని విద్యాసాగర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, జారీచేసిన ఉత్తర్వులు పూర్తిస్థాయిలో అమలయ్యేలా కూడా సంఘం తరపున నిరంతరం కృషిచేస్తూ కృషిచేస్తామని స్పష్టం చేశారు. పీఆర్సీ చైర్మన్ నియామకంతో వేతన సవరణకు సంబంధించిన తదుపరికార్యాచరణత్వరితగతిన ప్రారంభమవుతుందని ఆశిస్తున్నామని, ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించడం,అవసరమైన సమాచారాన్ని సేకరించడం, పరిశీలన తదితర ప్రక్రియలు వేగంగా సాగుతాయని విద్యాసాగర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ ఆధారంగా వేతన సవరణ ప్రక్రియ తొందరగా ముగియాలని కోరుకుంటున్నామని తెలిపారు. నాలుగు లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ప్రభుత్వం ఎడిషనల్ కోటమ్మ పెన్షన్ ని పునరుద్ధరించటం వల్ల ఎంతో సంతోషంగా ఉన్నారని వారికి కూడా ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. హెల్త్ కార్డు అంశంలో కూడా ప్రతి నెల 36 కోట్లు జమ చేయడం వల్ల హెల్త్ కార్డులు పై నాణ్యమైన సేవలు అందించడానికి పడుతుందని, అలాగే రిఫరల్ హాస్పిటల్స్ కు ఉంచిన పాత బాకీలను కూడా క్లియర్ చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి ఉద్యోగుల తరపున ఏపీ ఎన్జీవో సంఘం తన కృషిని నిరంతరం కొనసాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఎ.

# నైపుణ్యాభివృద్ధితోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ త్రిపురమల్లు అరుణ్ కుమార్




గుంటూరు, ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 01 :

విద్యతోపాటు నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటేనే ఉద్యోగఅవకాశాలుమెండుగా ఉంటాయని,విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే దిశగా విద్యాబోధన జరగాలని ప్రముఖ వ్యాపారవేత్త, సేవా తత్పరులు త్రిపురమల్లు అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 1వ తేదీన గుంటూరు నల్లపాడు లోని ఎం బి టి ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రాంగణంలో 4 నీటి శుద్ధి యంత్రాల ప్రారంభోత్సవకార్యక్రమంఘనంగాజరిగింది. ముఖ్య అతిథిగాహాజరైన త్రిపురమల్లు అరుణ్ కుమార్ ప్రసంగిస్తూ విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు గాను నాలుగు శుద్ధ జల యంత్రాలను విరాళంగా అందించడం జరిగిందని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సినీ కథానాయకులు, రాజకీయ నాయకులను అనుకరిస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా చదువులపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ మూడేళ్లు కష్టపడి చదివితే భవిష్యత్తుసుందరంగాగా ఉంటుందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య తో విద్యార్థులుతల్లిదండ్రులతో పాటు దేశానికి కూడా భారంగా మారకూడదని తెలిపారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో స్వచ్ఛంద సేవా సంస్థలను, సామాజికవేత్తలను, సేవాతత్పరులనుసమన్వయపరచుకుంటూపలువైవిధ్యమైనకార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో విద్యార్థులు సైతం చురుగ్గా పాల్గొనడం శుభపరిణామం అన్నారు

. సేవారంగంలో ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తున్నత్రిపురమల్లుఅరుణ్‌కుమార్‌అభినందనీయులు, ఆదర్శప్రాయులని తెలిపారు. నిధుల లేమి సేవా సంస్థలకు ప్రతిబంధకంగా మారకూడదని, దాతలుస్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సాయంతో పాటు సమయ దానం కూడా చేయాలని కోరారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోలూరి వీరారెడ్డి ప్రసంగిస్తూ తమ సంస్థ ఆధ్వర్యంలో విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులు నైపుణ్యాలను, నైతిక విలువలను పెంపొందించేలా వ్యక్తిత్వ వికాస నిపుణులచే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు నగరంలో వరుసగా మూడో ఏడాదిఎన్‌ఎంఎంఎస్‌శిక్షణతరగతులునిర్వహించటం సంతోషకరమని పేర్కొన్నారు. ఎం బి టి ఎస్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ తాళ్లూరి శేఖర్ ప్రసంగిస్తూ తమ కళాశాల అవసరార్థం నాలుగు వాటర్ ప్యూరిఫైయర్స్ అందజేసిన త్రిపురమల్లు అరుణ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు రానున్న రోజుల్లో సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని సమాజాభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఎం బి టి ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు టి.ఉమామహేశ్వరరావు చొరవ తీసుకుని 75 వేల రూపాయల విలువ చేసే శుద్ధ జల యంత్రాల అవసరాన్ని గమనించి 1300 మంది విద్యార్థులకు రక్షిత మంచినీటిని అందించడానికి కృషి చేయడం అభినందనీయమని అతిథులందరూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవత కార్యవర్గ సభ్యులు సూరం నారాయణరెడ్డి, మేకల రామారావు, డైరెక్టర్ నల్లమోతు సాంబశివరావు, నేస్తం సహ వ్యవస్థాపకులు తమ్మా ధనుంజయ రెడ్డి, ఎం బి టి ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విభాగాధిపతులు పి. అనురాధ, డాక్టర్ జి.వి. సురేష్, డాక్టర్ సి.హెచ్. మోసెస్ అరవింద్, అధ్యాపక సిబ్బంది డాక్టర్ కె. శ్రీవల్లి రాణి, మహమ్మద్ అలీ, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ వెలికితీసేందు కు క్విజ్ పోటీలు దోహదం : - బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడు వి.హనుమంతరావు







**ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 01 :**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహద పడతాయని బీసీ సంక్షేమ శాఖ సలహాదారులు వి.హనుమం తరావు అన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతి సంద ర్భంగా రవీంద్ర భారతిలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్ ఆధ్వర్యం లో ఖైరతాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఇఫ్తాకర్ బాయ్ అధ్య క్షతన మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పైన విద్యా ర్థులకు క్విజ్ పోటీలు నిర్వహిం చారు. పిసిసి వైస్ ప్రెసిడెంట్ అప్సర్ యూసుఫ్ జాహీ, పిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యా దవ్ లతో కలిసి ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి వి.హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లా డారు. మహాత్మా గాంధీ అహింస, సత్యం అనే మార్గాలతో భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టి న గొప్ప మహనీయుడు అన్నా రు. అలాంటి గొప్ప వ్యక్తి జయం తి పురస్కరించుకొని విద్యార్థు లకు క్విజ్ పోటీలు నిర్వహించ డం అభినందనీయమని అన్నా రు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి శకుంతల, సేవాదళ్ రాష్ట్ర, జిల్లా కమి టీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ కళా ప్రదర్శనలో 6 వేలకుపైగా ఎంట్రీలు









**న్యూఢిల్లీ,, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 1:**

లలిత కళా అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన 65వ జాతీయ కళా ప్రదర్శనలో దేశవ్యాప్తంగా 6,000కుపైగా కళాకృతులు అందాయి. రెండు దశల జ్యూరీ ఎంపిక అనంతరం 270 మంది కళాకారులు ఎంపికయ్యారు. ప్రదర్శనలో ఎంపికైన కళాకారులను సత్కరించడంతో పాటు వ్యర్థ పదార్థాలతో రూపొందించిన కళాకృతులను కూడా ప్రదర్శించారు.

# విజయవాడ ఉత్సవ్‌కు భారీ ఏర్పాట్లు

**విజయవాడ: ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 1:**

ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా విజయవాడ ఉత్సవ్ 2026 నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అక్టోబర్ 11 నుంచి 20 వరకు పున్నమి ఘాట్‌లో పది రోజుల పాటు ఈ ఉత్సవం జరగనుంది. శాస్త్రీయ, జానపద కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు, మెగా కార్నివాల్ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు
















# వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు

**-చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ధి**
**-వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా పది లక్షల వరకు నగదు రహిత వైద్యం**
**-వృద్ధుల సంరక్షణ కోసం 1700 మందికి జెరియాట్రిక్ కేర్ వింగ్ లో శిక్షణ**
**-30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలు**
**-ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియ సులభతరం**
**- ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారం**
**-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,**








**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 1:**

వృద్ధులగౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసాకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. వృద్ధులు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు వారి హక్కుల పరిరక్షణ, ఫిర్యాదుల వ రి ష్కా రా న్ని జి ల్లా స్థా ంుు లో ని ర ం త ర ం పర్యవేక్షించాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రవీంద్రభారతిలో రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులు, వయో వృద్ధులు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా అలాగే సహచర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి 1990 డిసెంబర్ 14న తీర్మానం 45/106 ద్వారా అక్టోబర్ 1ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. వృద్ధుల సేవలను గుర్తించడం, వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 3.53 కోట్ల జనాభాలో 32.69 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వృద్ధుల సంక్షేమంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివిధ అవగాహన, వైద్య, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా పిల్లల్లో బాధ్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను సమర్థంగా అమలు చేస్తూ వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలులి

వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 30 డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.ఆయా కేంద్రాల్లో పౌష్టికాహారం, వైద్య సేవలు, ఆటలు, వినోద కార్యక్రమాలను ఉచితంగా అందిస్తున్నారనీ వివరించారు. వృద్ధుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహణ ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియను సులభతరం చేశారు. గత ఏడాది నిర్వహణ ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో దాఖలైన 409 అప్పీళ్లలో 234 పరిష్కరించారనీ తెలిపారు.

తల్లిదండ్రులను నిరాదరించిన పిల్లల నుంచి ఆస్తిని తిరిగి తల్లిదండ్రుల పేరున బదలాయించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలోని అథారిటీల వద్ద 209 కేసులు నమోదుకాగా 135 పరిష్కరించారనీ అప్పిలేట్ అథారిటీ వద్ద నమోదైన 18 అప్పీళ్లలో 15 పరిష్కరించడం జరిగిందని వివరించారులి

14567కు ఫోన్ చేస్తే చేయూత

వృద్ధులకు అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు 14567 టోల్‌ఫ్రీ ఎల్డర్ లైన్ అందుబాటులో ఉందనీ మంత్రి తెలిపారు.వేధింపులు, నిరాదరణ, ఒంటరితనం, ఆశ్రయం వంటి సమస్యలపై వృద్ధులు ఈ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో సహాయక బృందాలు స్పందించి వారికి అండగా నిలుస్తున్నాయన్నారు.

రాష్ట్రంలో సామాజిక భద్రతకు చేయూత పింఛన్లు కీలకంగా నిలుస్తున్నాయనీ అర్హులైన 15.60 లక్షల మంది వృద్ధులకు నెలకు రూ.2,016 చొప్పున పింఛన్‌లి అందిస్తూ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. వృద్ధాప్యంలో ఎదురయ్యే తీవ్రమైన అనారోగ్య సమస్యలతో కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్సలి అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నిరాదరణకు గురైన, నిరాశ్రయులైన వృద్ధులకు సురక్షితమైన ఆశ్రయం, దుస్తులు, పౌష్టికాహారం, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేస్తున్నమన్నారులి.

ప్రస్తుతం 10 వృద్ధాశ్రమాలు నిర్వహణలో ఉన్నాయన్నారు.

వృద్ధుల సంరక్షణలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని తీర్చిదిద్దేందుకు 1,700 మందికి జెరియాట్రిక్ కేర్‌గివింగ్‌లో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, వయోవృద్ధులు కాదు.. నవ సమాజ నిర్మితులు అని మంత్రి పొన్నం తెలిపారు.

వయోవృద్ధుల అనుభవం, ఆలోచనలు సమాజ అభివృద్ధికి ఎంతో కీలకం అని మంత్రి అన్నారు. వయోవృద్ధులను సమాజానికి మార్గదర్శకులుగా, బ్రాండ్ అంబాసిడర్లుగా గౌరవించాలన్నారు. తల్లిదండ్రులకు సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతం అని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు వయోవృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వయోవృద్ధుల రక్షణ, గౌరవం, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

అవసరమైతే చట్టాల్లో నిబంధనలు మార్చి అయినా వయోవృద్ధులకు రక్షణ కల్పిస్తాం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి వివరించారు. వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ బస్ పాస్‌లు ఇవ్వాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఆర్టీసీని తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని వివరించారు. సీసీఎస్ ,పీఎఫ్ తదితర బకాయిల చెల్లింపులు చేస్తున్నామన్నారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిల పరిష్కారంపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాం అన్నారు.

త్వరలోనే రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులకు కార్యాచరణ ప్రకటిస్తాం అని తెలిపారు. వయోవృద్ధుల అనుభవం కుటుంబ అభివృద్ధికి, ప్రభుత్వ అభివృద్ధికి ఉపయోగపడాలని మంత్రి పొన్నం సూచించారు

ఈ సందర్భంగా వృద్ధుల సంక్షేమం, సేవా కార్యక్రమాలకు విశేషంగా కృషి చేసిన పలువురు ప్రముఖులను మంత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజేంద్ర బోయి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, పలువురు అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వృద్ధులు పాల్గొన్నారు.

# పురానా ఖిలాలో నృత్య మహోత్సవం





**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 1:**

చారిత్రక పురానా ఖిలా వేదికగా ఇంద్రప్రస్థ నృత్య మహోత్సవం 2026 ప్రారంభమవుతోంది. దేశంలోని శాస్త్రీయ, సమకాలీన నృత్య సంప్రదాయాలను ఒకే వేదికపై పరిచయం చేయడమే ఈ ఉత్సవం లక్ష్యం. దేశవ్యాప్తంగా కళాకారుల ప్రదర్శనలతో భారతీయ నృత్య కళా వైవిధ్యాన్ని ప్రేక్షకులకు అందించనున్నారు






Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136